ANDHRA JYOTI, Vijayawada. Regd No. 375. ★★★ Telephone: 1343.

చందారేట్లు

	లోపలివారికి	బయటివారికి
	రు. పై.	రు. పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

మ్యానేజింగ్ డైరెక్టర్.
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

120382

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్, లైన్ బ్లాకులు సకాలంలో చేసియివ్వగలము
మేనేజింగ్ డైరెక్టరు వారికి,
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 4 :: సంచిక 50 | విజయవాడ, ఆగస్టు 20, 1963 మంగళవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

"ఇండియా వైమానిక రక్షణ బాధ్యత పూర్తిగా మనదే"

సంయుక్త విన్యాసాలలో విదేశీ విమానాలు పాల్గొనడంవల్ల దీనిలో ఎట్టి మార్పు వుండదని శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

మన సిబ్బందికి శిక్షణ గరపడం మాత్రమే వీటి లక్ష్యమని లోకసభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19—

సంయుక్త వైమానిక విన్యాసాలపై ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ఒక ప్రకటన చేస్తూ, భారత వైమానికులకు శిక్షణ గరిపే నిమిత్తం విదేశ విమానాలు కొద్ది వారాలు ఈ విన్యాసాలలో పాల్గొనడంవల్ల ఇండియా వైమానిక రక్షణకు భారతీయ వైమానిక దళమే పూర్తి బాధ్యత వహించాలన్న ప్రభుత్వ విధానంలో ఎట్టి మార్పు లేదని స్పష్టం చేశారు.

సోవియెట్ యూనియన్, చెకోస్లొవేకియాలలో శ్రీ భూతలింగం బృందం పర్యటన గురించి ప్రస్తావిస్తూ మన వైమానిక రక్షణ ఏర్పాట్లకు, రక్షణోత్పత్తికి తటస్థ రక్షణ సరంజామాకు ఆ దేశాల నుంచి అదనపు సహాయం లభించడానికి మంచి అవకాశాలు కలవని ఆయన తెలియజేశారు.

అమెరికా, బ్రిటన్‌లతో చేసుకొన్న ఒప్పందంలోని ప్రముఖ అంశాలను గురించి చెబుతూ చైనాదాడిచేసిన సమయంలో ఇండియా తరపున తీసుకోవలసిన చర్యలు చేసుకొనే హక్కు ఆ దేశాలకు లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

కామన్వెల్త్ రాజ్యాలమధ్య సహజంగా వుండే అవగాహన దృష్ట్యా ఇండియాపై చైనా దాడిచేసిన సమయంలో బ్రిటిష్ ప్రభుత్వం ఇండియాతో సంప్రతింపులు జరుపుతుందని శ్రీ నెహ్రూ చెప్పారు.

అదేవిధంగా ఇండియా వైమానిక రక్షణకు అదనపు సహాయం చేసే విషయమై అమెరికా, ఇండియాతో చర్చలు జరుపుతుందని ఆయన వివరించారు.

వైమానిక రక్షణతో సహా ఇండియా రక్షణ బాధ్యతలు పూర్తిగా భారత ప్రభుత్వానివేనని ఇండియా స్పష్టం చేసిందని ఆయన ఉద్ఘాటించారు.

సంయుక్త వైమానిక విన్యాసాలు, వైమానిక సిబ్బందికి శిక్షణగరపడం, రాడార్ నిరికరాల పరిధుల విషయమై అమెరికా, బ్రిటిష్ ప్రభుత్వాలతో భారత ప్రభుత్వం తుదుర్చుకొన్న ఒప్పందం గురించి శ్రీ నెహ్రూ పార్లమెంటులో చేసిన ప్రకటన పూర్తిపాఠం ఇది:

"గత వారంలో నేను సభలోచేసిన ప్రకటనలలోనున సరిహద్దులలో తాజా పరిణామాలను గురించి, ముఖ్యంగా ఉత్తర సరిహద్దులు పొడవునా చైనా సేనల సమీకరణను గురించి ప్రస్తావించాను. గత అక్టోబర్‌లో చైనా పెద్ద ఎత్తున దాడి జరిపినప్పటి నుంచి చైనా తిరిగి దాడి చేసిన సమయంలో దాన్ని తీవ్రంగా ఎదుర్కొనే నిమిత్తం మన రక్షణ వ్యవస్థను బలపరచుకొనడంలో నిమగ్నులమైనాము

"సరిహద్దులలో పరిస్థితుల దృష్ట్యా మన రక్షణ వ్యవస్థను పటిష్టం చేసుకొనడానికి తగిన పరికరాలను సమకూర్చుకొనడంతో పాటు భారతీయ వైమానిక దళాన్ని, వైమానిక రక్షణ ఏర్పాట్లను బలపరచుకొనడానికి గల మార్గాలను గురించి మనం పరిశీలిస్తున్నాము

"పరిహద్దులలో పరిస్థితుల దృష్ట్యా మన రక్షణ వ్యవస్థను పటిష్టం చేసుకొనడానికి తగిన పరికరాలను సమకూర్చుకొనడంతో పాటు భారతీయ వైమానిక దళాన్ని, వైమానిక రక్షణ ఏర్పాట్లను బలపరచుకొనడానికి గల మార్గాలను గురించి మనం పరిశీలిస్తున్నాము

"ఇండియా వైమానిక రక్షణ బాధ్యతలు పూర్తిగా భారత ప్రభుత్వానివేనని ఇండియా స్పష్టం చేసిందని ఆయన ఉద్ఘాటించారు.

సంయుక్త వైమానిక విన్యాసాలు, వైమానిక సిబ్బందికి శిక్షణగరపడం, రాడార్ నిరికరాల పరిధుల విషయమై అమెరికా, బ్రిటిష్ ప్రభుత్వాలతో భారత ప్రభుత్వం తుదుర్చుకొన్న ఒప్పందం గురించి శ్రీ నెహ్రూ పార్లమెంటులో చేసిన ప్రకటన పూర్తిపాఠం ఇది:

"గత వారంలో నేను సభలోచేసిన ప్రకటనలలోనున సరిహద్దులలో తాజా పరిణామాలను గురించి, ముఖ్యంగా ఉత్తర సరిహద్దులు పొడవునా చైనా సేనల సమీకరణను గురించి ప్రస్తావించాను. గత అక్టోబర్‌లో చైనా పెద్ద ఎత్తున దాడి జరిపినప్పటి నుంచి చైనా తిరిగి దాడి చేసిన సమయంలో దాన్ని తీవ్రంగా ఎదుర్కొనే నిమిత్తం మన రక్షణ వ్యవస్థను బలపరచుకొనడంలో నిమగ్నులమైనాము

"పరిహద్దులలో పరిస్థితుల దృష్ట్యా మన రక్షణ వ్యవస్థను పటిష్టం చేసుకొనడానికి తగిన పరికరాలను సమకూర్చుకొనడంతో పాటు భారతీయ వైమానిక దళాన్ని, వైమానిక రక్షణ ఏర్పాట్లను బలపరచుకొనడానికి గల మార్గాలను గురించి మనం పరిశీలిస్తున్నాము

దీక్షతో పని చేయండి
దేశం
శక్తి
మీ పైన
ఆధారపడివుంది



ఎన్.సి.సి. నిర్బంధ సైనిక శిక్షణ పథకం ప్రారంభోత్సవం సందర్భంలో అగస్టు 14వ తేదీన ఢిల్లీ యూనివర్శిటీ ఆవరణలోని హన్స్‌రాజ్ కాలేజీ వద్ద జరిగిన పెరేడ్‌లో పాల్గొన్న 14 వేల మంది క్యాడెట్ల నుద్దేశించి ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తున్న దృశ్యం

బొంబాయి సమ్మె సందర్భంలో అల్లర్లు

ఒకచోట డ్యూటీలోవున్న బస్సు డ్రైవర్‌పై మూక ద్రావకం చల్లిన ఫలితంగా గాయాలు

రేపు కార్మికుల సానుభూతి సమ్మె ప్రారంభం

బొంబాయి, ఆగస్టు 19—

బొంబాయి మునిసిపల్ కార్మికుల సమ్మెకు సానుభూతి సూచకంగా మొత్తం మూడు షిఫ్టులలోను పనిచేస్తున్న 35 వేల మంది రేపు కార్మికులలో మొదటి షిఫ్టులోని 12 వేలమంది నేటి ఉదయంనుంచి సమ్మె ప్రారంభించారు.

బొంబాయి రవాణా, కేంద్ర కార్మికుల సంఘం కార్యదర్శి శ్రీ ఎన్. ఆర్ కులకర్ణి పి. టి. ఐ విలేకరితో మాట్లాడుతూ మిగిలిన 25 వేలమంది కార్మికులు కూడా నేడు పనికి హాజరు కాబోరని తెలియజేశారు.

మునిసిపల్ కార్మికులను అణచి వేయడానికి భారత రక్షణ నిబంధనలను వినియోగిస్తున్నందుకు నిరసనగా రేపు కార్మికులు సమ్మె చేస్తున్నారని తెలియజేశారు.

మొదట షిఫ్టు కార్మికులు నేటి ఉదయం 7-30 గంటలకు ఇక్కడ రేపులో సమావేశమై తాము సమ్మెచేస్తున్నామని అధికారులకు తెలియజేశారు. తర్వాత వారు కార్మిక సంఘ కార్యాలయానికి వెళ్ళారు.

సమ్మెనేసున్న రేపు కార్మికులలో సూపర్‌వైజర్స్ వరకును రేపుకు ఎగుమతి దిగుమతి చేసే కార్మికులు, బొంబాయి పోర్టు ట్రస్టుకు చెందిన సిబ్బంది, తదితరులు వున్నారు.

రేపు కార్మికుల సమ్మెవల్ల యూరప్‌కు వెళ్ళవలసిన ప్రయాణీకుల నౌకలకు సంబంధించిన పనికి ఎటి అంతరాయం కలగబోదని శ్రీ కులకర్ణి చెప్పారు. ప్రయాణీకుల నౌకలకు ఎట్టి అవరోధం కలగనీయబడదని తాము హామీ ఇస్తున్నామని ఆయన చెప్పారు.

రేపు కార్మికుల సమ్మె బుధవారం ఉదయంతో ముగుస్తుందని ఆయన అన్నారు.

ఆరుగురు రేపు కార్మికుల అరెస్టు

పోలీసు కమిషనర్ ఉత్తర్వులను ధిక్కరించినందుకు ఇవాళ ఉదయం 9-00 గంటలకు తాము ఆడుగుడు రేపు కార్మికులను అరెస్టు చేశామని పోలీసులు చెప్పారు.

డ్రైవర్‌కు గాయాలు

బొంబాయి విద్యుచ్ఛక్తి సరఫరా, రవాణా సంస్థకు సంబంధించిన ఒక బస్సు డ్రైవర్‌పై నేటి ఉదయం కొందరు ద్రావకం పోయగా ఆతని శరీరం కొంత కాలిపోయిందని పోలీసులు చెప్పారు. ఈ సంఘటన నేటి మధ్యాహ్నం 12 గంటల ముందు జరిగింది.

ఆ బస్సును ఆపి లోపలికి ద్రావకం చిమ్మారని పోలీసులు చెప్పారు

గాయపడిన డ్రైవర్‌ను అనుమతితో చేర్చారు గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న సమ్మెలో ఇట్టి సంఘటన జరగడం ఇదే ప్రథమం.

ఈ సంఘటన జనసాంద్రత ఎక్కువగల మధ్య బొంబాయిలో దంతాన్వాడిలో జరిగిందని బెస్టు కంపెనీ చైర్మన్ శ్రీ ఎం. ఎస్ మహాదేశ్వర్ చెప్పారు.

కార్మికుల కోసం ప్రత్యేకించిన ఒక బస్సుతోసహా మరి రెండు బస్సులను ఆదే ప్రాంతంలో ఒక గుంపు విధ్వంసం చేసిందని కూడా ఆయన చెప్పారు.

లోకసభలో సభ్యుడు స్పీకర్ అనుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 19— లోకసభలో 25 నిమిషాలపాటు తీవ్ర వాదోపవాదాలు జరిగిన తర్వాత బొంబాయి సమ్మె పరిస్థితిపై ప్రత్యేకంగా చర్చ జరగాలన్న ప్రతిపక్ష వాదనలను లోకసభ స్పీకర్ సమర్థించారు

(మిగతా 2 వ పేజీలో)

ఇండియా దేశీయ, విదేశీయ విధానాలు విఫలమైనవట

నెహ్రూ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ లోకసభలో కృపలానీ విమర్శ

మంత్రివర్గం రాజీనామా చేసి తిరిగి ఎన్నికలు జరపాలని సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 19—

ప్రధాని నెహ్రూ నాయకత్వాన వున్న కేంద్ర మంత్రిమండలి దేశీయ, విదేశీయ విధానాలు విఫలమైనవని ఆచార్య కృపలానీ నేడు ఆరోపించారు.

లోకసభలో కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల తరపున నెహ్రూ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

మంత్రివర్గం ప్రజలను "ఆర్థిక మాంద్యం అనే బురద"లోకి దించుతున్నదని, చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనడంలో వారి మనోస్థయిర్యాన్ని బలహీనపరుస్తున్నారని ఆచార్య కృపలానీ ఆరోపించారు.

ఆచార్య కృపలానీ అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించినప్పుడు ప్రేక్షకుల గ్యాలరీలు సభ క్రిక్కిరిసిపోయింది.

ఆయన గంటసేపు చేసిన ప్రసంగాన్ని ముగిస్తూ ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఎన్నుకొనడానికి దేశవ్యాప్తంగా ఎన్నికలు జరపాలని సూచించారు.

ప్రస్తుత ప్రభుత్వం రాజీనామా చేసినపక్షంలో ఎవరు అధికారాన్ని స్వీకరించాలి? అని పెక్కుమంది కాంగ్రెస్‌వాదులు తనను ప్రశ్నిస్తున్నారని ఆయన అన్నారు.

ఈ ప్రభుత్వం రాజీనామా చేసినపక్షంలో కొత్త ఎన్నికలు జరపాలని ఆయన సూచించారు. ఆ ఎన్నికలలో ఎవరు అధికస్థానాలు సంపాదించుకొంటే వారే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చునని ఆయన అన్నారు.

ఏ పార్టీకి మెజారిటీ రానిపక్షంలో మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవచ్చునని ఆయన సూచించారు.

ఇంగ్లండ్, అమెరికాలలో మాత్రమే రెండు పెద్ద రాజకీయ పక్షాలు కలవని తటస్థ ప్రజాస్వామ్య దేశాలన్నింటిలోను మిశ్రమ మంత్రివర్గాలను ఏర్పాటు చేసే సంప్రదాయం కలదని ఆయన అన్నారు. ఇట్టి మిశ్రమ మంత్రివర్గాలు ప్రపంచంలో ఉత్తమంగా పని చేస్తున్నవని ఆయన చెప్పారు.

మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయడానికి తగిన బలం ఒకే రాజకీయ పక్షానికి వుండవలసిన అవసరం లేదని ఆయన చెప్పారు.

ఏ పార్టీకి తగిన మెజారిటీ లభించనపక్షంలో కొన్ని పార్టీలు కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చునని కృపలానీ సూచించారు.

ఆయన ఈ ప్రకటన చేసినప్పుడు ఈ అవిశ్వాస తీర్మానాన్ని బలపరుస్తున్న ప్రతిపక్షాలవారు హర్షధ్వానాలు చేశారు.

ఆచార్య కృపలానీ చేస్తున్న విమర్శలను ప్రధాని నెహ్రూ వ్రాసుకొన్నారు.

ఆచార్య కృపలానీ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"నేను ఈ సభలో 73 మంది సభ్యులకు (అవిశ్వాస తీర్మానాన్ని బలపరుస్తున్న వారు) మాత్రమే ప్రతినిధినని భావించరాదు. నా తరపున కాంగ్రెస్ కంటె ఎక్కువమంది ఓటర్లుకలరు.

"1962 జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మొత్తం ఓట్లలో నూటికి 45.27 వంతులు మాత్రమే వచ్చాయి ప్రతిపక్షాలు ఆస్థానాలని నూటికి 54.73 వంతుల ఓట్లు సంపాదించాయి. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన వారిలో కమ్యూనిస్టులు లేనప్పటికీ వారు కూడా ఒక విషయంలో మాతో ఏకీభవిస్తున్న విషయాన్ని గుర్తుంచుకొనాలి. వారికి కూడా ఈ ప్రభుత్వంలో విశ్వాసంలేదు."

శ్రీ ఇంద్రజిత్ గుప్తా (కమ్యూనిస్టు): "మీపట్ల కూడా మాకు విశ్వాసంలేదు"

ఆచార్య కృపలానీ: ఈ తీర్మానంలో వున్న సమస్యేమి, మీకు నా పట్ల విశ్వాసం వున్నా లేకపోయినా ప్రయోజనం ఏముంది? నేను పరిపాలకుడను కాను.

"కొంతకాలం క్రితం కమ్యూనిస్టులు విడిగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడముద్వారా వారికుండా ప్రస్తుత ప్రభుత్వంపై విశ్వాసం లేదన్న విషయం స్పష్టమైంది.

"సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటింగు పద్ధతిలో ఎన్నికలు జరిగిన పక్షంలో ప్రతిపక్షాలకు కాంగ్రెస్ కంటే ఎక్కువ వోట్లు వచ్చి వుండేవి తక్కువ వోట్లు సంపాదించిన పార్టీ సభలో మెజారిటీ పార్టీగా వుండడానికి ఈ ఓటింగ్ పద్ధతి అవకాశం కల్పిస్తున్నది."

కృష్ణానది వరద మట్టం

విజయవాడ, ఆగస్టు 19— నేటి సాయంత్రం మూడు గంటలకు విజయవాడ ఆనకట్టవద్ద కృష్ణ నీటి మట్టం 13.7 అడుగులవుంది నేటి రాత్రికల్లా 14 అడుగులు దాటుకో గల సూచన ఉన్నవి.

కొలంబో సూచనల పట్ల చైనా మొండి వైఖరి

వివాద పరిష్కారానికి కయిరో కొత్త ప్రతిపాదనలు చేయలేదని నెహ్రూ వివరణ

ఎనిమిది రాజ్యాల సమావేశాన్ని ఏర్పాటుచేసే తలంపుకూడా లేదని లోకసభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19—

కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదించకుండా చైనా ప్రభుత్వం మొండి పట్టుదలను ప్రదర్శిస్తున్న కారణంగా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ గాని, కొలంబో రాజ్యాలలో మరొకటిగాని పంపిన ప్రత్యామ్నాయ ప్రతిపాదన లేవీ ప్రభుత్వానికి చేరలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలియజేశారు.

ఎనిమిది రాజ్యాల - ఇండియా, చైనా, ఆరు కొలంబో రాజ్యాల సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకూడా లేదని ఆయన చెప్పారు.

ప్రధాని నెహ్రూ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"మనకు సంబంధించినంతవరకు లొగడ ప్రకటించిన వైఖరికే కట్టుబడి వుంటాము కొలంబో ప్రతిపాదనలను చైనా పూర్తిగా ఆమోదించినప్పుడు మాత్రమే దాని తో చర్చలు సాధ్యంకాగలవన్నదే మన వైఖరి. దానికి అనుగుణంగానే మన రక్షణ పాటవాన్ని పెంచుకొనే కార్యక్రమాన్ని మనము కొనసాగిస్తాము."

కొలంబో ప్రతిపాదనలను చైనా అడుగు అడుగునా తిరస్కరిస్తున్న దృష్ట్యా ప్రభుత్వం తీసికొన గోరుతున్న చర్యలు ఏవి? ఈ విషయమై కొలంబో ప్రతిపాదనలవల్ల ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొనగలదా? అని పెక్కుమంది సభ్యులు ప్రశ్నించారు.

ప్రధాని నెహ్రూ బదులు చెబుతూ, కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదించకుండా చైనా మొండి వైఖరిని ప్రదర్శిస్తున్న కారణంగా ఏర్పడిన పరిస్థితి గురించి తమ అభిప్రాయాన్ని ఇండియా ఎప్పటికప్పుడు వ్యక్తపరచడమే ఉన్నదని తెలిపారు.

తమ ప్రతిపాదనలను పూర్తిగా అంగీకరించడంకు చైనాకు కొలంబో రాజ్యాలు విధాలాలు వ్యక్త పరచి వుండవచ్చును ప్రధాని నెహ్రూ తెలిపారు.

ప్రధాని నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"ఈ విషయంలో కలిగిన పరిణామాల గురించి, చైనా ప్రభుత్వం మొండి వైఖరి గురించి కొలంబో రాజ్యాలకు మేము ఎప్పటికప్పుడు తెలియజేస్తూనే వున్నాము ప్రస్తుత పరిస్థితిలో ఆ రాజ్యాలకు కర్తవ్యాన్ని నిర్దేశించడం మా ఉద్దేశం కాదు అది వాంఛనీయం కూడా కాదు. మన వైఖరిని స్పష్టం చేస్తున్నాము. తమకు ధైర్యంగా తోచిన తర్వాత తీసుకునే సమస్యను ఆ రాజ్యాలకే విడిచిపెడుతున్నాము."

ప్రత్యక్ష దర్పణద్వారా లేదా ఇతర మార్గాలద్వారా ఇండియా-చైనా వివాద పరిష్కారానికగల ప్రత్యామ్నాయ ప్రతిపాదనల గురించి పరిశీలించనిదిగా ఇండియాకు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ అలీ సబ్రీగాని, ఆయన ప్రభుత్వంగాని మాచించడం జరిగిందా అని శ్రీ త్రిదీబ్ కుమార్ చౌధురి ప్రశ్నించగా ప్రధాని నెహ్రూ సమాధానమిస్తూ, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ నుంచిగాని, ఇతర ఏ ప్రభుత్వంనుంచిగాని ఎట్టి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ప్రభుత్వానికి చేరలేదని, కాని, మనకు కొన్ని ప్రతిపాదనలు చేశామని, వాటిని గురించి సభవారికి కూడా తెలుసునని, హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానానికి ఈ వివాదాన్ని నివేదించడానికి, లేదా, ఉభయ పక్షాలకు ఆమోదయోగ్యమైన నిపుణులనుంచి ఎన్నుకొనగల వ్యక్తుల మధ్య మధ్యస్థత్వానికి ఇండియా అంగీకరించ గలదని ఆ సూచనలలో తెలియజేశామని చెప్పారు.

అంతకముందు శ్రీ హెచ్. వి. కామత్, సురికొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు శ్రీమతి లక్ష్మీమీనన్ సమాధానమిస్తూ, రెండు దేశాలపై ఆమోదించిన కొలంబో

[మిగతా 6 వ పేజీలో]

చైనా చేజే మన గగన పరిధి అతిక్రమణలు

న్యూఢిల్లీ ఆగస్టు 19—

ఇండియా-చైనా పరిహద్దులలో సోవియెట్ విమానాలు గూఢచారి చర్యలు జరిపినట్టు ఇంతవరకు ప్రభుత్వానికి ఎట్టి సమాచారం అందలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ప్రకటించారు.

గగన పరిధి అతిక్రమణ ఆరోపణలను ఖండిస్తూ, చైనా ప్రభుత్వం కొత్తగా చేసిన ప్రకటనలో, చైనా సేనల కేంద్రీకరణ గురించి తెలుసుకొనడానికి మన పరిహద్దులో నిరంతరం విమానాలు గూఢచారి కార్యకలాపాలు జరుపుతున్నవన్న అనుమానం చైనావారికలదని ధాంచవచ్చునా అని శ్రీ హెచ్. వి. కామత్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ ఈ విషయాన్ని తెలియజేశారు

చైనా వారు మన గగన పరిధిని అతిక్రమింతడంపై సభ్యులు అడిగిన పెక్కు ప్రశ్నలకు ప్రధాని, రక్షణ మంత్రి సమాధానమిస్తూ, విదేశ విమానాలను తుల్చి వేయడానికి భారత వైమానిక దళానికి అధికారం వున్నదని, కాని, ఆ విమానాలు మన్నులు, సలహాలేమీ అడుగుల ఎత్తున ఎగురుతూ ఆశ్చర్యంతో గగనాలనవచ్చి వెడుతున్న కారణంగా అది సాధ్యం కావడంలేదని తెలిపారు

అకాశంలోనే ఇందుకోసం ప్రత్యేకంగా ఒక పెద్ద వైమానిక దళాన్ని కూడా వుంచితే

[మిగతా 2 వ పేజీలో]

1969 ఆగస్టు 20 మంగళవారం
శ్రీశోభకృతునామ సంవత్సర
భాద్రపద శుద్ధ పాడ్యమి
పాడ్యమి : వ॥ 1-08
మఖ : వ॥ 9-35
వర్జ్యం: సా॥ 5-58 నుంచి 7-39 వరకు

1969 ఆగస్టు 21 బుధవారం
శ్రీశోభకృతునామ సంవత్సర
భాద్రపద శుద్ధ విదియ
విదియ : వ॥ 1-42
పుబ్బ : వ॥ 10-44
వర్జ్యం: సా॥ 6-28 నుంచి 8-09 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

చేతి పరిశ్రమలు

వస్త్రము ఇళ్ళను అందంగా తీర్చి దిద్దుకొనాలనే అభిలాష ఎవరికి కలగదు? ఏ తరగతికి చెందినవారైనా, తాము నివసించే గృహాలను కలిగినంతలో చక్కని వస్తువులతో అలంకరించుకొని ఆకర్షణీయంగా చేసుకొనాలన్న కోరిక ఎవరికి వుండదు?

కాని, మన దేశంలో ఇందుకు అవకాశాలు బొత్తిగా తక్కువ. చక్కని పనితనాన్ని, చూపించే అందమైన వస్తువులు మన దేశంలో తయారుకాక కాదు. మన చేతి పరిశ్రమలు ప్రాచీన కాలంనుంచి జగత్ప్రసిద్ధమైనవి. కాశ్మీరునుంచి కన్యాకుమారి వరకు అన్ని రాష్ట్రాలలోను, ఆయా ప్రాంతాల ప్రత్యేక నైపుణ్యాన్ని తెలిపే ఎన్నో రకాల వస్తువులు నేటికీ తయారవుతున్నవి. ఆంధ్రప్రదేశ్‌లో కొండపల్లి బొమ్మలు, నిర్మల్ వస్తువులు మన దేశంలో ఇతర ప్రాంతాలలోనే కాక, విదేశాలలో కూడా కీర్తి ప్రతిష్ఠలార్జించుకొన్నాయి. అయినా, వాటికి రాదగినంత ప్రాచుర్యం రాలేదు. అవి పొందదగినంత ప్రజాదరణ పొందలేదు.

దీనికి ప్రధాన కారణం వాటి ధరలే. అవి ధనికులైన ఏ కొద్ది మందికో మాత్రమే అందుబాటులో వుంటున్నవి. మధ్య తరగతి ప్రజలకు గాని, స్వల్పాదాయాలు తెచ్చుకొనే ఇతర వర్గాలకు గాని అవి కేవలం విలాస వస్తువులుగానే మిగిలిపోతున్నవి. అందులో జీవన వ్యయం పెరుగుతున్నంతగా జీవన ప్రమాణం పెరగని రోజులివి. నిత్య జీవితావసర వస్తువులకే సంపాదన చాలీ చాలని స్థితిలో అధిక ధరలుపెట్టి గృహాలంకరణ వస్తువులను కొనడం ఊహించరాని మాట.

ఈ కారణం చేతనే, చేతి పరిశ్రమలు అభివృద్ధి చెందాలంటే వాటి ధరలను తగ్గించక తప్పదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మొన్న హైదరాబాదులో సూచించారు. చేతితో తయారైన అలంకరణ వస్తువుల వాడకాన్ని కేవలం ధనిక వర్గాలకే పరిమితం చేయడం ఎన్నటికి లాభపాటి కాదు. ఇతర ఆదాయ వర్గాలవారుకూడా వాటిని ఆదరించడం మొదలిడిన నాడే ఆ పరిశ్రమలకు సంపూర్ణ ప్రోత్సాహం లభిస్తుంది. ఆధునిక పరికరాలను ఉపయోగించడంవల్ల వస్తువులు చౌకగా, విరివిగా తయారై, ధరలను తగ్గించడం సాధ్యపడే పక్షంలో అట్టి పరికరాలను వాడకంలోకి తేవడమే మంచిది. అయితే, ఆధునిక పరికరాలను ప్రవేశపెట్టేటప్పుడు, అవి కళాకారుడి సృజనాత్మక నైపుణ్యానికి దోహదం చేసేవిగానే వుండేట్టు చూడడం అవసరం.

చేతి పరిశ్రమలు 16 లక్షల మందికి జీవనాధారంగా వుంటున్నవి. ఈ కారణం చేతనే కాక, వీటి ఎగుమతులను అభివృద్ధి చేయడంద్వారా ఆర్జించగలిగిన విదేశీ మారకపు ద్రవ్యం దృష్ట్యాకూడా వాటిని ప్రోత్సహించవలసి వుంది. గత సంవత్సరం చేతి వస్తువుల ఎగుమతుల ద్వారా సుమారు 22 కోట్ల రూపాయల మేరకు విదేశీ మారకపు ద్రవ్యం మనకు లభించింది. దీన్ని నూటికి మరొక 50 వంతుల వరకు పెంచుకొనడానికి అవకాశం వుందని హైదరాబాదులో సమావేశమైన ఆలిండియా హ్యాండీక్రాఫ్ట్స్ బోర్డు అభిప్రాయపడుతున్నది.

విదేశాలలో, ముఖ్యంగా పాశ్చాత్య దేశాలలో మన చేతి వస్తువులపై ఆసక్తి లేకపోలేదు. సరియైన పద్ధతులలో ప్రదర్శించడం ద్వారా, ముఖ్యమంత్రి సూచించినట్టు నాణ్యాన్ని పెంచడంద్వారా ఈ ఆసక్తిని వినియోగించుకొనాలి. ముఖ్యంగా, ఈనాటి అవసరాలకు, అభిరుచులకు తగిన విధంగా వస్తువులను తయారు చేయించాలి. అవి ప్రాచీన భారత సంస్కృతినే కాక ఈనాడు జరుగుతున్న అభ్యుదయకర పరిణామాలనుకూడా ప్రతిబింబించేవిగా వుండాలి. ఇట్టి మార్పులకు అనుగుణమైన శిక్షణను కళాకారులకు కల్పించాలి. ఈ పని అన్ని జరిగిన నాడు మన దేశంలోనే కాక, విదేశాలలో సయితం మనకు తగినంత మార్కెట్ ఏర్పడి, మన వస్తువులు ఇతర దేశాల వాటితో పోటీ చేయగలిగిన స్థితికి రాగలవు.

విదర్భ ప్రాంతంలో వరదలు

నాగపూరు, ఆగస్టు 19— నిన్నరాత్రి నుంచి విదర్భప్రాంతంలో వరదలు తగ్గుముఖం పట్టాయి. చాందా, ప్రసాద్, దిగ్రాస్ ప్రాంతాలలో పరిస్థితి మెరుగైనట్టు ఇక్కడకు అందిన సమాచారం ద్వారా తెలియవచ్చింది.

చైనాకు వ్యతిరేకంగా రష్యా, అమెరికాలు పోరాడగల స్థితి

రాగలదని తాను భావించడం లేదని ఉపవిదేశాంగమంత్రి హారిమన్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 19—

ప్రస్తుతం చైనా, రష్యాల మధ్య విభేదాలున్నప్పటికీ చైనాకు వ్యతిరేకంగా అమెరికా, రష్యాలు సంయుక్తంగా తమ సేనలను కేంద్రీకరించే సమయం రాగల సూచనలు లేవని అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి అవెరెల్ హారిమన్ నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ హారిమన్ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ తాము అనుసరించవలసిన పద్ధతుల విషయంలో ఆ రెండు (రష్యా, చైనా) దేశాల మధ్య విభేదాలు కలవని, కాగా స్వేచ్ఛా ప్రపంచాన్ని నిర్మూలించాలన్నదే వారి తుది లక్ష్యమని అన్నారు.

అణ్వస్త్రాలకు సంబంధించిన రహస్యాలను ప్రాన్సుకు తెలియజేయడానికి అమెరికా నిర్ణయించిన పక్షంలో సోవియెట్ యూనియన్ ఆ సమాచారాన్ని చైనాకు అందజేసే అవకాశాలు లేవని హారిమన్ చెప్పారు.

హారిమన్ ఇటీవల అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై మాస్కోలో జరిగిన చర్చలలో పాల్గొన్నారు.

చైనాను పూర్తిగా వెలివేయడానికి ప్రపంచం దృష్టిలో-ముఖ్యంగా ఆసియా దేశాల దృష్టిలో-చైనా ఒక్కటే శాంతియుత సహజీవనాన్ని ప్రతిపాదిస్తున్నదన్న భావాన్ని కలుగజేయడానికి మాస్కో ఒడంబడికపై ఫ్రాన్స్‌కూడా సంతకం చేయాలన్న అభిలాష సోవియెట్ ప్రధాని కృశ్చెవ్‌లో కానవచ్చిందని ఆయన చెప్పారు.

ఫ్రాన్సును అమెరికా ఒక అణ్వస్త్ర రాజ్యంగా గుర్తించినదని, ఈ ప్రతిపత్తినే చైనాకు కూడా వర్తింప చేయాలన్న ఉద్దేశం తమకు లేదని హారిమన్ అన్నారు.

కృశ్చెవ్ బెర్లిన్‌గోడ వర్యటన "చైనాకు పెద్ద విమానం" అని ఆయన వర్ణించారు.

పంజాబ్ పరిస్థితి

నెహ్రూతో భిన్నవర్గాల నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19— ఇద్దరు మాజీ పంజాబ్ మంత్రులు శ్రీ గియాన్‌సింగ్ రేరేవాలా, శ్రీ బరంజన్ సింగ్ తవాన్‌లు నిన్న ఇక్కడ ప్రధాని నెహ్రూతో విడి విడిగా సమావేశాలు జరిపారు.

శ్రీ రేరేవాలా పంజాబ్ కాంగ్రెసులో తిరుగుబాటువల్లానికి చెందినవారు. శ్రీ తవాన్ ముఖ్యమంత్రి కైరాన్ ప్రధాన అనుచరులలో ఒకరు.

శ్రీ కైరాన్‌పై వచ్చిన అవినీతి, అక్రమ పరిపాలన ఆరోపణల గురించి విచారణ జరిపించాలని శ్రీ రేరేవాలా ప్రధాని నెహ్రూను కోరినట్టు తెలుస్తున్నది.

శ్రీ రామ్ ప్యారా (ఎం. ఎల్. ఎ.) పై జరిగిన దౌర్జన్యం గురించి కేంద్ర సంస్థచే దర్యాప్తు జరిపించాలని కూడా ఆయన కోరినారట.

పంజాబ్ రాష్ట్రంలో ప్రతిపక్షం కార్యకలాపాల గురించి ప్రధానికి శ్రీ తవాన్ వివరించారట.

ముఖ్యమంత్రిని పదగొట్టడానికి ప్రతిపక్షాలన్నీ చేతులువలిపాయని ఆయన చెప్పారట.

ప్రెస్ కౌన్సిల్ బిల్లు

కొన్ని కొత్త పరిణామాల దృష్ట్యా వాయిదాపడగల సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 19—ప్రెస్‌కౌన్సిల్ బిల్లు ప్రకారం చైర్మన్‌ను, సభ్యులను నిర్ణయించడానికి ఏర్పాటు చేయవలసివున్న కమిటీలలో పనిచేయడానికి రాజ్యసభ చైర్మన్, లోకసభ స్పీకర్ తమ అనుమతిని తెలిపినట్లు తెలుస్తున్నది.

ఈ కారణంచేత పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో ప్రతిపాదించ వలసివున్న ఈ బిల్లు వాయిదా పడగలదని భావిస్తున్నారు.

సెలెక్షన్ కమిటీలలో తాము పాల్గొనడం కొత్త సంప్రదాయం కాగలదని, రాజ్యసభ చైర్మన్‌కు, లోకసభ స్పీకర్‌గా తనకు నంటల పరిస్థితి ఏర్పడ వచ్చునన్న అభిప్రాయాన్ని పార్లమెంట్ ఉభయసభల అధ్యక్షులు వ్యక్తపరచినట్లు తెలుస్తున్నది.

ఈ పరిస్థితి దృష్ట్యా బిల్లు ముసాయిదాను ప్రభుత్వం పునఃపరిశీలన జరపగలదని భావిస్తున్నారు.

నెహ్రూ ప్రకటన

[1 వ పేజీ తరువాయి]

తన్ను వాటిని కూల్చివేయడం సాధ్యంకాదని కూడా ప్రధాని నెహ్రూ చెప్పారు.

ఇట్టి చిక్కు అన్ని దేశాలకు వున్నదేనని, మనం ఈ విషయంలో మరింతగా చిక్కులను ఎదుర్కొనవలసి వస్తున్నదని ఆయన అన్నారు

మనము వాటిని కూల్చివేయవలెనంటే మన విమానాలు ఎత్తుప్రదేశాలలోకి ఎగిరి వెళ్ళి, వాటిని గాలింపని నిమ్మట కర్య తీసికొనవలసివస్తున్నదని, ఈ అతిక్రమణాన్ని పరిగా పరిహారం మీదనే జరుగుతున్నదని ప్రధాని తెలియజేశారు.



ప్రముఖ జాతీయవాది శ్రీ మాగంటి బాపినీడుగారి 68 వ జన్మదినోత్సవం
ఇటీవల ఏలూరులో జరిపిన నప్పటి చిత్రం

బొంబాయిలో సమ్మె

(1 వ పేజీ తరువాయి)

సమ్మెకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, దానిపై నేటి సాయంత్రం సభలో ఒక ప్రకటన చేయడానికి యత్నించవలసిందిగా ఆయన కార్మికమంత్రిని ఆదేశించారు.

బొంబాయిలో టాక్సీడ్రైవర్ల సమ్మె

బొంబాయి, ఆగస్టు 19— బొంబాయి నగరంలో గత అర్ధరాత్రి మంచి టాక్సీ డ్రైవర్లు సమ్మె ప్రారంభించారు. నగరంలో రోడ్లపై ఎక్కడా టాక్సీ కానరావడం లేదు

నగరంలో బస్సులు, ట్రాములు, టాక్సీల నిల్చింది నిన్నకూడా సమ్మె చేశారు. రోజూ 17 లక్షలమందికిపైగా ప్రయాణీకులను చేరవేస్తున్న వన్నెండు వందల బస్సులు, 40 ట్రాములు, 12 ట్రాలీ బస్సులు గత రెండు రోజులుగా రోడ్లపై కానరాలేదు.

ముఖ్యమంత్రితో శ్రీ రాజ్ నారాయణ్ సింగ్ చర్చల వైఫల్యం

హింద్ మజ్దూర్ పంచాయత్ నాయకులు, ఆలిండియా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు రాజ్ నారాయణ్ సింగ్ ప్రభృతులు ముఖ్య మంత్రి కన్నుంవార్, ఆయన మంత్రివర్గ సభ్యులతో జరిపిన చర్చలు విఫలమైనవి.

ప్రభుత్వ యాజమాన్యంలో వున్న బస్సులు, మునిసిపల్ ఆధీనంలో వున్న బస్సులు మొత్తం 50 తిరుగుతుండగా కొందరు వాటిపై రాళ్ళు రువ్విన ఫలితంగా నగరంలో అక్కడక్కడ 14 సంఘర్షణలు జరిగినవి.

73 మంది అరెస్టు

భారత రక్షణ నిబంధనలు, బొంబాయి పోలీసు చట్టం క్రింద పోలీసులు నిన్న మొత్తం 73 మందిని అరెస్టు చేశారు. అత్యవసర సర్వీసులతో పనికి హాజరు కావడానికి నిరాకరించిన కార్మికులను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

గత వారం హింద్ మజ్దూర్ యూనియన్‌కు చెందిన ఆగ్రనాయకు లందరినీ అరెస్టు చేశారు గత వారంలో మొత్తం 850 మందిని అరెస్టు చేశారు.

కాంగ్రెసు కార్యకర్తల సేవ

నిన్న బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ సన్నువార్‌తో సహా కొంతమంది మంత్రులు బొంబాయి నగర వీధులను బాగుచేయడానికి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ప్రారంభించిన ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఈ ఉద్యమంలో పది వేల మందికి పైగా వలంటీర్లు, సాంఘిక సేవకులు చేరారు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయం తెలియజేసింది.

తిరిగి పనిలో చేరవలసిందిగా బొంబాయి మునిసిపాలిటీ చేసిన విజ్ఞప్తిని పాటించనందువల్ల కారణం తెలియజేయవలసిందిగా మునిసిపల్ కార్మికులలో నూటికి 60 వంతుల మందికి అధికారులు నోటీసులు పంపారు.

పనిలో చేరండి లేకపోతే ఉద్యోగాల నుంచి తొలగింపగలమన్న మునిసిపల్ కమిషనర్ ఆది హెచ్చరిక కాలపరిమితి ముగిసింది. దీని పరిశీలనా పనిలోకి చేరని రెండు వేలమంది తాత్కాలిక పనివారిని అధికారులు వర్తీస్‌నుంచి తొలగించారు.

హోటల్ కార్మికుల సమ్మె

మునిసిపల్ కార్మికుల సమ్మెవల్ల సామభూతి సూచకంగా నగరంలోని కొన్ని హోటళ్ళ కార్మికులు గత అర్ధరాత్రి నుంచి సమ్మె ప్రారంభించారు.

20 వ తేదీన సమ్మెలో బ్యాంకి సిబ్బందికూడా పాల్గొనవచ్చునట

మునిసిపల్ కార్మికులపట్ల సామభూతి సూచకంగా నగరంలోని కొన్ని బ్యాంకుల సిబ్బంది కూడా 20 వ తేదీన సమ్మె చేయాలన్న విజ్ఞప్తిని పురస్కరించుకొని బ్యాంకులు, భీమా సంస్థలు, నౌకా వాణిజ్య సంస్థలలో పనిచేస్తున్న ఆయిదు లక్షల మంది కార్మికులు ఒక లక్ష మంది మధ్యతరగతి ఉద్యోగులు సమ్మెలో పాల్గొనవచ్చునని బొంబాయి మజ్దూర్ సంఘర్ష సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. ఆర్. కులకర్ణి నిన్న ఇక్కడ చెప్పారు.

గవర్నరు పంచాయతీ

కొయ్యలగూడెం, ఆగస్టు 19—గవర్నరు పంచాయతీ అధ్యక్షపదవికి శ్రీ రాఘవరావు వెంకటపతిరాజు రాజీనామా ఇచ్చినందున శ్రీ గోనిన సత్యనారాయణ (తండ్రి వెంకన్న) గారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

అలహాబాద్ కార్మికులు కూడా సమ్మె చేయగలరట

డాక్టరు లోహియా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19—బొంబాయి మునిసిపల్ ఉద్యోగుల సమ్మెకు సానుభూతి సూచకంగా అలహాబాద్ మునిసిపల్ కార్మికులు కూడా సమ్మె చేయవచ్చునని సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ రామ మనోహర్ లోహియా నిన్న ఇక్కడ చెప్పారు.

ఆయన ఒక పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ బొంబాయిలో సమ్మె అన్ని శాఖలకు వ్యాపిస్తున్నదని అన్నారు.

ఆ సమ్మెను ప్రభుత్వం నెత్తురుతో మాత్రమే అణచివేయ గలదని ఆయన అన్నారు.

తాము పరిష్కారాన్ని కోరుతున్నామని, బొంబాయి గ్రామికవర్గం ఓడిపోవడానికి ముందు దేశంలో నెక్కువమంది సోషలిస్టులు అణచివేయ బడవలసి వుంటుందని డాక్టర్ లోహియా చెప్పారు.

భారతీయ వస్త్రాలపట్ల తూర్పు ఐరోపా రాజ్యాల ఆసక్తి

శ్రీ పి. డి. కమ్మార్ వివరణ

మాస్కో, ఆగస్టు 19— భారతీయ వస్త్రాలకు హంగరీ, యుగోస్లావియా, తూర్పు జర్మనీల మంచి మార్కెట్ కలదని అదేశాలలో పర్యటించిన భారతీయ వాణిజ్య సంస్థ డివిజనల్ మేనేజర్ శ్రీ పి. డి. కమ్మార్ నిన్న ఇక్కడ చెప్పారు.

తూర్పు యూరోపియన్ దేశాలలో తన పర్యటన ముగించుకొని ఆయన నిన్న ఇక్కడకు వచ్చారు.

హంగరీ ప్రజలు భారతీయ ఉన్ని, మేలోస్కు, కాశ్మీర్ శాలువలు ఇతర వస్త్రాలపట్ల అత్యంత ఆసక్తి కనబరుస్తున్నారని ఆయన అన్నారు.

భారతీయ వస్త్రాల దిగుమతి విషయమై భారత వాణిజ్య సంస్థతో ఒక ఒప్పందం కుదుర్చుకొనడానికి హంగరీ ప్రతినిధివర్గం ఒకటి ఇండియా వెళ్ళనదని, ఉన్నతస్థాయిలో మరొక ప్రతినిధివర్గం అక్టోబర్ - నవంబర్ మాసాలలో ఇండియా సందర్శించ వచ్చునని కూడా ఆయన తెలియజేశారు.

యుగోస్లావియాలో మాలు వస్త్రాలకు మంచి మార్కెట్ కలదని ఆయన అన్నారు.

"ఇజ్రాయెల్ మాపై దురాక్రమణ చేస్తే..."

దాన్ని తాము ప్రతిఘటించగలమని సిరియా రక్షణమంత్రి హెచ్చరిక

డమాస్కస్, ఆగస్టు 19—

ఉభయ దేశాల మధ్య సరిహద్దుల వెంబడి ఇజ్రాయెల్ కొత్త దురాక్రమణ చర్యలకు దిగిన పక్షంలో దాన్ని తమ సైన్యం అణచివేయగలదని సిరియన్ రక్షణ మంత్రి హెచ్చరించారు.

ఈప్రకటన నిన్నరాత్రి ఇక్కడ విడుదలైనది. ఈ ప్రకటనలో ఇజ్రాయిల్ ప్రధాని, రక్షణమంత్రి అయిన లెవిఎష్కాల్ ఇటీవల చేసిన ప్రసంగాన్ని గురించి ప్రస్తావించారు.

సరిహద్దులలో ఇజ్రాయిల్ సైనికులను కేంద్రీకరిస్తున్నట్టు సిరియా నిన్న ఆరోపించింది.

ఏసైనిక మండలంలోను, సరిహద్దులలోను ఇజ్రాయిల్ అసాధారణంగా సేనలను కేంద్రీకరిస్తున్నదని సిరియా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు. సిరియాపై దురాక్రమణ జరపాలన్న లక్ష్యంతోనే ఈ కేంద్రీకరణ జరుగుతున్నదని కూడా ఆయన చెప్పారు.

తమపై ఎంత దురాక్రమణ జరిగిన సాధ్యమైన మార్గాలన్నింటిలో సిరియాదాన్ని తిప్పికొట్టగలదని సిరియా ప్రభుత్వం అమెరికా, లిబ్యా, బ్రిటిష్ రాయబారులకు స్పష్టంచేసింది.

ఇజ్రాయిల్ ఖండన

ఉభయ దేశాలమధ్య సరిహద్దులలో ఇజ్రాయిల్ సైనికులను కేంద్రీకరిస్తున్నట్టు సిరియా చేసిన ఆరోపణలకు "ఎట్టి ఆధారాలు" లేవని ఇజ్రాయిల్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న జెరూసలెంలో చెప్పారు.

హామన్ ప్రాంతంలో తమ కవ్వింపు చర్యలను కప్పిపుచ్చడానికి సిరియా ఇట్టి ప్రచారం చేస్తున్నదని ఆయన అన్నారు.

గలీలీ సముద్రం తూర్పుతీరంలో గల హావోన్ గ్రామం చుట్టుప్రక్కలగల ఇజ్రాయిల్ వ్యవసాయ క్షేత్రాలపై సిరియన్ గస్తీకేంద్రాలవారు ప్రతిరోజు కాల్పులు జరుపుతున్నారని ఇజ్రాయిల్ ఆరోపిస్తున్నది.

హులెలోయలో సంఘర్షణలు

ఈరాత్రి ఇజ్రాయల్‌కు చెందిన హులెలోయలో నిన్న సిరియన్ గస్తీ కేంద్రాలు ఇజ్రాయల్ సేనలమధ్య కాల్పులు జరిగాయి. తమపై దాడి జరపడానికి ఇజ్రాయల్ యత్నిస్తున్నదని సిరియా ఆరోపించింది.

హులెలోయలో పనిచేస్తున్న ట్రాక్టర్ డ్రయివర్లపై సిరియన్ గస్తీసిబ్బందివారు రెండుసార్లు కాల్పులు జరిపారని అయితే ఎట్టి నష్టం వాటిల్లలేదని ఇజ్రాయిల్ రేడియో పేర్కొన్నది.

పాక్ సరిహద్దులలో సైనిక సమీకరణ

అంతర్జాతీయ పరిశీలకులను పంపవలెనన్న సూచనను శ్రీ నెహ్రూ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 19—ఇండో - పాకిస్తాన్ సరిహద్దులలో ఎవరైనా సేనలను కేంద్రీకరిస్తున్నది, లేనిది పరిశీలించడానికి అంతర్జాతీయ పరిశీలకులను పంపాలన్న సూచనను ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో త్రోసిపుచ్చారు.

శ్రీ రంగా చేసిన ఈ సూచనను శ్రీ నెహ్రూ ఇలా సమాధాన మిచ్చారు.

"మన సరిహద్దు ప్రాంతాలన్నింటికి అంతర్జాతీయ పరిశీలకులను పంపాలని మనం వాంఛించడంలేదు."

సరిహద్దు అతిక్రమణలను నివారించడానికి సరిహద్దు ప్రాంతాలలోని ప్రజలను సాయుధులను చేయాలని, శ్రీ ఎల్. ఎం. సింఘ్వీ చేసిన సూచనను కూడా శ్రీ నెహ్రూ త్రోసిపుచ్చారు.

పాక్-సోమాలీ వాణిజ్య ఒప్పందం

డాక్టర్ షెర్‌మార్కె ప్రకటన

కరాచీ, ఆగస్టు 19— "వ్యయం విడ్డయాదికారం ప్రాతిపదికపై" కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకొనడానికి ఇండియా, పాకిస్తాన్‌లు యత్నించాలని సోమాలీ ప్రధాని షెర్‌మార్కె చెప్పినట్టు పాకిస్తాన్ రేడియో నిన్న తెలియజేసింది.

పెషావర్‌లో పత్రికలవారితో ప్రసంగిస్తూ డాక్టర్ షెర్‌మార్కె పై విధంగా అన్నారట.

మంగళవారం నాడు సోమాలీ, పాకిస్తాన్‌లు ఒక వర్తక ఒప్పందంపై సంతకాలు చేయగలవని కూడా డాక్టర్ షెర్‌మార్కె చెప్పారు. తమకు సాంకేతిక సహాయం అందజేయడానికి పాకిస్తాన్ అంగీకరించిందని కూడా ఆయన అన్నారు.

మలేసియా పథకం అమలుకు సింగపూర్, బోర్నియోల నిర్ణయం

సింగపూర్, ఆగస్టు 19—

ఆగస్టు 31 వ తేదీన మలేసియా పథకాన్ని అమలు జరపడానికి సింగపూర్, ఉత్తర బోర్నియోలు నిర్ణయించు కొన్నవని ప్రధాని లీ కువాన్ యూ నిన్న ఇక్కడ ప్రకటించారు.

మలయా, సింగపూర్, ఉత్తర బోర్నియో, సారవాక్‌లు కలసి ఆగస్టు 31 వ తేదీన మలేసియా సంఘంగా రూపొందవలసి వుంది. అయితే ఉత్తర బోర్నియోలో సమితి సర్వేవల్ల దీనిలో కొంత జాప్యం జరుగుతున్నది

సింగపూర్ పార్లమెంటు సభ్యులతో లీ ఇలా చెప్పారు: "మలేసియా ఒప్పందంలో మనం భాగస్వాములం కాము. సింగపూర్ సిన్న దేశమైనప్పటికి, ఆ ప్రజలు తమ హక్కుల కోసం సమైక్యంగా పోరాగలరని ప్రపంచానికి ఋజువు చేయాలి"

కూచింగ్‌కు సమితి ప్రతినిధి వర్గం వచ్చినప్పుడు మలేసియా వ్యతిరేకులు చేసిన ప్రదర్శనల గురించి ప్రస్తావిస్తూ ప్రభుత్వం అవకాశమిస్తే కమ్యూనిస్టులు దాని నూరెట్లు ఎక్కువ ప్రదర్శనలు జరపగలరని ఆయన అన్నారు.

కమ్యూనిస్టుల తర్యలను ఇహిర్గతపరచడానికి కూచింగ్‌లో ఎవరికీ ధైర్యం లేదని లీ అన్నారు.

కూచింగ్‌కు 63 మంది మలయా పోలీసు అధికారుల పయనం

సారవాక్‌లో అత్యవసర పర్వీసులలో చేరడానికి సిన్న కౌలాలంపూర్ నుంచి 63 మంది పోలీసు ఉద్యోగులు విమానంలో కూచింగ్ వెళ్ళారు.

సమితి పరిశీలక బృందాలకు వ్యతిరేకంగా ఇంకా ప్రదర్శనలు జరిగిన పక్షంలో వాటిని ఎదుర్కొనడానికి ఈ ఉద్యోగులు వెళ్ళినట్టు తెలుస్తున్నది.

ఈ విధంగా మలయానుంచి సారవాక్ వెళ్ళిన పోలీసు జట్టులో ఇది మూడవదని పోలీసు శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు

బోర్నియోలో సమితి ప్రజాభిప్రాయాన్ని సేకరించడాన్ని పరిశీలించే సమిత్తం మలయా మరి ఇద్దరిని నియమించినట్టు సిన్న కౌలాలంపూర్‌లో ప్రకటించారు.

జైలు వార్డర్ మృతి

షిమోగాలో తుపాకి కాల్పులకు గురియై

షిమోగా (మైసూరు), ఆగస్టు 19— షిమోగా జిల్లా జైలు వార్డర్ నేటి ఉదయం తుపాకి కాల్పులకు గురియై మరణించాడు.

వార్డర్ హనుమంతప్ప (32) నేటి ఉదయం జైలు గేటులను తెరచాడని, ఇంతలోనే రైఫిల్ కాల్పులు జరిగాయని, అక్కడకక్కడే అతను మరణించాడని పోలీసు వర్గంవారు చెబుతున్నారు.

హనుమంతప్ప విధాయకంగా వున్నాడని అంటున్నారు. దర్యాప్తు జరుగుతున్నది. ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదు.

కృష్ణానది వరదమట్టం

24 గంటలలో 1.6 అడుగులు పెరుగుదల

విజయవాడ, ఆగస్టు 19—ఇరవైనాలుగు గంటలలో కృష్ణానది వరదమట్టం 1.6 అడుగులు పెరిగినట్టు అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

నిన్న మధ్యాహ్నం కృష్ణ వరదమట్టం 12 అడుగులు కాగా నేటి మధ్యాహ్నం 3-00 గంటలకు 13.7 అడుగులకు పెరిగింది.

నది అడుగులకు పైగా కృష్ణ వరదమట్టం పెరిగితే ఇచ్చే హెచ్చరికలను తెలియచేశారు.

కృష్ణ వరదమట్టం వచ్చే 24 గంటలలోను ఇంకా పెరగవచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే వరదమట్టం 15 అడుగులు పెరిగేవరకు ఎలాంటి అందోళన పడనవసరం లేదని అధికారులు అంటున్నారు. దానిని ప్రమాద స్థాయిగా పరిగణిస్తారు.

జీవనవాక్యం

దసరా, దీపావళి పండుగలు

ఆంధ్రులకు, ముఖ్యమయిన దసరా, దీపావళి పండుగలు ఈ సంవత్సరం, ఏ ఏ తేదీలలో జరుపుకోవాలి అనే విషయంలో, వివిధ పంచాంగ కర్తలు వివిధ రకాలుగా వ్రాశారు.

కొందరు కారదా నవరాత్రులు సెప్టెంబరు 18 నుంచి 28 వరకు అని, దీపావళి అక్టోబరు 17 న అని వ్రాయగా, మరికొందరు కారదా నవరాత్రములు అక్టోబరు 18 నుంచి 27 వరకు అని, దీపావళి నవంబరు 15 న అని వ్రాశారు.

కాని, ప్రభుత్వ కార్యాలయాలకు దీపావళి నవంబరు 15 వ తేదీన సెలవుదినం అని తెలుస్తున్నది.

ఈ సంవత్సరం అశ్వయుజమాసం అధిక మాసమని తెలుస్తున్నది సాధారణంగా పండుగలు మున్నగు కార్యములు విజ మాసములో చేయుదురుగదా!

కాబట్టి, సిద్ధాంతులీ విషయాన్ని పరిశీలించి, దసరా, దీపావళి పండుగలు ఏ తేదీలలో తెలియపరుస్తారని ఆశిస్తున్నాను.

ఒక పౌరుడు,
కొత్తగూడెం కాలరీస్.

• • •

గుంటూరు - విజయవాడ రోడ్డు

దక్షిణ ప్రాంతములనుంచి వచ్చు అన్ని రోడ్లు గుంటూరువద్ద ట్రంకురోడ్డులో కలిసి, విజయవాడకు వెళ్ళి అక్కడనుంచి అన్ని ప్రాంతములకు చీలిపోవును. విజయవాడ, గుంటూరుల మధ్య ట్రంకురోడ్డు తగినంత వెడల్పులేక రోడ్డుమార్జినులు యితరులచేత అక్రమించబడినందున, యీ రోడ్డున లారీపోకలు హెచ్చుకావడంవల్ల వచ్చే, పోయే బస్సులు తప్పుకొనుటకు తగినంత స్థలంలేక లారీలు, బస్సులక్రింద మనుష్యులు పడి ప్రమాదాలు ఎక్కువగాజరగడానికి అవకాశ మేర్పడుతున్నది.

ప్రభుత్వంవారు వెంటనే గుంటూరు విజయవాడలమధ్య రోడ్డు వెడల్పు చేయించి మార్జినులలోవున్న ఆక్రమణలను తొలగించి రాతిపోకలకు తగు నడుపాయాలు కల్పించి ప్రమాదాలు జరగకుండా ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతున్నాను.

ఒక పౌరుడు,
మంగళగిరి

• • •

హరిజన విద్యార్థుల యిబ్బందులు

ఇప్పుడు కాలేజీలలో చదువుతున్న హరిజన విద్యార్థులు ప్రభుత్వం సహాయం చేస్తుంది గదాయని ఆశించి ఆ ధైర్యంచేతనే కాలేజీలో నేరుతున్నారు. ఆ ధైర్యం గనుక లేకపోతే ఏ ఒక్కరూ కాలేజీలో చేరరు. ఏదో కొంత సొమ్ము మొదట అప్పుచేసుకొని స్టైపండ్ ఫీజులకని, పుస్తకాలకని పంపాడాయన కాని కాలేజీలలో చేసిన, తక్కిన హాస్టలు బిల్లులు వగయిరాలు స్కాలర్‌షిప్పులు మంజూరయినాక తీసుకువేసారు. ఇప్పటికీ ఈ రివాజు ప్రయివేటు కాలేజీలన్నిటిలోను గలదు. ప్రభుత్వం కాలూకు కాలేజీలలోను కొన్నిచోట్ల గలదు. కొన్నిచోట్ల మాత్రం ప్రతినెల బిల్లు చెల్లించ మంటున్నారు. ఇది హరిజన విద్యార్థులు తట్టుకోలేకపోతున్నారు.

ఉదాహరణకు మా స్వవిషయం ఇచ్చట ఉదహరించడం అవసరమని భావిస్తున్నాను. నేను రిటైరయిన ప్రాథమికోపాధ్యాయుణ్ణి. నాలుగు ఎకరాల భూమి మాత్రమే గలదు. అది ఆంధ్రుడను. నా కుమార్తె 365మార్కులతో స్కూలుఫైనల్‌లో కృతార్థురయినారు. కాహాతు లేకపోయినా శ్రద్ధగా చదివే వారని స్నేహితులీజా పుస్తకాలకని, హాస్టలు ఆడ్వాన్సులకని కొంత సొమ్ము అప్పుచేసి, పార్టీ స్టైపెండు తీసుకొని రాజమండ్రి ఆర్ట్సు కాలేజీకి

వనితావని

ప్రతి మంగళవారం ప్రచురణ

మేడమ్ చాంగ్-కై-షేక్

చైనా ప్రజాస్వామ్య సంస్థాపకుడు, జాతీయ ప్రభుత్వ నిర్మాత జనరల్ చాంగ్-కై-షేక్ అర్ధాంగి మేడం చాంగ్-కై-షేక్ విశ్వ విఖ్యాత మహిళ. సాహసానికి, వీర్యానికి ఆమెకు పెట్టింది పేరు.

ఆమె చైనా జాతీయ చరిత్రలో ఆగ్రనాయిక స్థానం అలంకరించడమే కాదు, క్రియాత్మక జీవనధారకు జీవనాడియై చైనీయులకు చైతన్యవంతం చేసింది. వారిలో సమైక్యత, సంఘటనాశక్తి, గౌరవప్రదమైన స్వాతంత్ర్య సిద్ధాంతం జాగృత మొనర్చింది. ఆమె రాజకీయజీవితం, కార్యకలాపాలు చూసి చైనా దేశమే కాక యావత్ప్రపంచం ఆశ్చర్యచకితమైంది. ఆమె సమున్నత జీవితచరిత్ర ప్రకాశరశ్మికలు మరుమడుగు మారుమూలలలో ప్రవేశించాయి.

మేడమ్ చాంగ్-కై-షేక్ షాంఘై నగరంలో 1899 లో జన్మించింది. ఈమె తండ్రి విదేశపర్యటన వల్ల ఉదర పోషణార్థమై పరివార సమేతంగా అమెరికా దేశం వలస వెళ్లారు.

మూలం :
శ్రీమతి శచీరాణి 'గుర్టూ'
అనువాదం :
శ్రీమతి
పిన్నింటి లక్ష్మీదేవి

అక్కడ క్రైస్తవమతాన్ని స్వీకరించారు. బాగా దవ-మార్జించారు మేడమ్ చాంగ్ అనుచ కడపటి సంతతి. ఆమె బాల్యనామం "మేలింగ్" అంటే "సుందర జీవితం" అని అర్థం.

బాల్యావస్థయందే ఆమెలో అపూర్వ సామర్థ్యం, విలక్షణ ప్రతిభ గోచరించాయి. ఆమె సాహిత్యాభిరుచి కలిగి వున్నందువల్ల అతత్వరలో విద్యాభ్యసనరంగంలో పురోగమనమందింది. ఆమె తన కీర్తి, బుద్ధిశాలిత్వ, అంతశ్చేతనాశక్తితో తన సహచరులను విస్మయమందించింది. పదొమ్మిది సంవత్సరాల వయస్సులో ఆమె అమెరికా కాలేజీలో బి. ఎ. పరీక్షలో సర్వప్రథమురాలిగా ఉత్తీర్ణురాలయింది

అధ్యయనం పూర్తియై ఆమె స్వదేశం తిరిగి వచ్చినప్పటికి చైనా రాజకీయాలలో అనేక మార్పులు సంభవించాయి. లిబరల్ ప్రభుత్వము పతనమైంది. డాక్టర్ సన్‌యట్-సేన్ కూడ కొంతకాలం జపానుకు పారిపోయి తలదాచుకోవలసి వచ్చింది.

ఆనాటి చైనా స్థితి అత్యంత శోచనీయం. అంధకారపు గహ్వరంలో ధరణి తొన్నూ తెలిక – పొరుకొంటలోనూ ఒక ప్రకాశకిరణం కానరాని దురవస్థలో పతమత మౌతోంది. మంచూ ప్రజలద్వారా చైనా ఉత్తర భూభాగాలు విధ్వంసం చేయబడ్డాయి. దేశంలో అంతఃకలహాల్వలల ప్రజ్వరిల్లాయి.

అరోజులలోనే షాంఘైలో మేలింగ్ అనుకోకుండా డాక్టర్ సన్‌యెట్-సేన్ సహాయకుడు. సైనిక సలహాదారు, ఆజేయుడు పేరుగాంచిన మార్షల్ చాంగ్-కై-షేక్‌ను కలవకోవడం జరిగింది. ఒకరోజు ఒకనొకరు అర్థంచేసుకుని ప్రేమించుకున్నారు చాంగ్-కై-షేక్ మేలింగ్ తల్లిని వివాహానికి అనుమతింపవలసిందిగా కోరాడు. కాని ఆమె అంగీకరించలేదు. కారణం - ఆతనికి అప్పటికే వివాహమైవుంది; ఆతను తన మొదటి భార్యకు విడాకులిచ్చాడు - క్రిస్టియన్ క్రైస్తవుడుకాడు - అనే విషయాలవల్ల చాంగ్-కై-షేక్ ప్రజామన్నన పొందలేకపోయాడు.

యువకుడైన చాంగ్ విరాశచెంది తన పూర్వదర్శకుడైన సన్‌యెట్-సేన్ వద్దకు సలహాకొరకు వెళ్ళాడు. సన్‌యెట్-"కొద్దిరోజులు పరీక్షించు" అని సలహా చెప్పాడు. దృఢశంకల్ప వ్రతుడు, విగ్రహంగల చాంగ్ పదేళ్ళ పర్యంతం పరీక్షించాడు. దుఃఖం, నిరాశ అణచ్లేయంతమాత్రం ఏకరీతిమొనర్చలేకపోయాయి అతరువాత చాంగ్-కై-షేక్ చైనాకి సర్వాధికారి అయ్యాడు, వెంటనే తన చరిత్రాలవాంఛను నెరవేర్చుకొన్నాడు.

1927 డిశంబర్ ఒకటవ తేదీన చైనా ఏకైక నాయకుడు జనరల్ చాంగ్-కై-షేక్‌తో సౌందర్యరాశి మేలింగ్ పాణిగ్రహణం జరిగింది.

వివాహ సమయానికి సన్‌యెట్ సేన్ దివంగతుడయ్యాడు. చైనా దేశంలో పైన పన్యం, పరస్పర కలుషత్వ వాహ్నులు ఇంకా మిగిలే ఉన్నాయి. ఆ సమయంలో ఈ నూతన దాంపత్య అవతరణం రాజకీయ క్షేత్రంలో అమితమైన సంచలనం కలిగింది.

అయితే, ఆ దంపతుల గురుతర కార్యభార నిర్వహణ, నిరంతర ప్రగతిశీల కార్యాచరణ వల్ల చైనీయులకు విశ్వాసం కలిగే కొంది వారిపై భక్తి శ్రద్ధ లేర్పడినాయి చైనా ప్రజాసీకానికి ఆ దంపతులు మార్గనిర్దేశం చేస్తున్నట్టయింది.

మేడమ్ చాంగ్-కై-షేక్ అత్యంత స్థితప్రజ్ఞురాలైన మహిళ. ఆమె తన భర్త జీవితంలో ప్రవేశించడమే తడవుగా తన అపూర్వ ప్రేమ, ఆత్మబలంతో ఆయన జీవితం ప్రభావితం చేసింది. ఈ సత్సాహచర్యం మహా యోధుడుగా వున్న చాంగ్‌ను మహావ్యక్తిగా మార్చివేసింది.

చైనా దేశానికి ఆ కాలంలో చాంగ్ దంపతుల సహకారం ఎంతో అవసరం. డాక్టర్ సన్‌యట్-సేన్ చైనాను సమైక్యతవంటి కనిన కలలన్నీ భగ్నమైపోయాయి ఒక కమ్యూనిస్టు దళం చాంగ్‌కు విరుద్ధంగా చైనా ఉత్తరంలో కొంత భూభాగాన్ని హస్తగతం చేసికొంది. అది తన అధికారాన్ని హాంగ్‌కాంగ్ వందుకూడ అమలు జరిపింది.

ఇన్ని క్లిష్ట పరిస్థితులు, ప్రమాదాలు వచ్చినప్పటికి మేడమ్ చాంగ్ వివలితం కాలేదు. ఆమె తన భర్తతోబాటు మందు మైన షాంఘై నగరాన్ని విడచి సముద్ర తీరంలో వున్న నాన్‌కింగ్‌లో ఒక చిన్న కుటీరంలో గృహస్థానాన్ని కొనసాగించింది అక్కడినుంచే చైనా నూతన రాజధాని నిర్మాణం కొనసాగించాలని వారి తలంపు

నాన్‌కింగ్ ఒక చిన్న ముక్కికు గ్రామం అన్నీ పట్టి కుళ్ళు శేమ. చరిత్రలో విడి వుటాయి మహాఇరుకైన వందులు. రెండు బండ్లు తప్పుకోవడానికి వీలైన ఒక్క రోడ్డు కూడా లేదు ఆయినా చాంగ్ దంపతులు ధైర్యాన్ని కోల్పోలేదు.

మేడమ్ చాంగ్ అత్యంత ధైర్య సాహసాలను ప్రదర్శించింది. ఆమె కంటి పిల్లలకు ఎన్నో స్కూళ్ళు తెరచింది. తన ఆదర్శాలకనుగుణంగా విద్యాబోధన గరపింది

కొన్ని సంవత్సరాల తరువాత "ఈ పిల్లలు దేశానికి నిజమైన వీరసేనానులు కాగలరని తోస్తున్నది" అని ఆమె వ్రాసింది. "వీరి జీవిత నడవడికను సరియైనమార్గంలో మలచగలిగితే వారు తమ దేశానికి గౌరవ ప్రతిష్ఠలు సమకూర్చుకోగలరు వారి హృదయాలలో విప్లవ జ్వాలలు రగల్కొంటున్నాయి" అంది. ఆమె భావి పౌరులు కాబోయే ఆ సుకోమల హృదయాలలో కార్య దక్షత, శక్తి సామర్థ్యాలను నిండ వేసింది.

ఆమె తన జీవిత సహచరుడైన జనరల్ చాంగ్-కై-షేక్‌లో కూడ కర్తవ్యపరాయణత భావాన్ని నింపింది. అతని మనో జగత్తులో ఎన్నో ఆశయాలను జాగృతమొర్చింది. భార్య ప్రేరణ, ఆమె తల్లికి చేసిన వాగ్దానం కారణంగా జనరల్ చాంగ్-కై-షేక్" కొత్త నిబంధన" మరియు సంగ్రహణం చేశాడు క్రైస్తవ మతాన్ని స్వీకరించాడు. భార్య సలహాలు, సహకారంతో పాశ్చాత్య ఆదర్శాలు-ముఖ్యంగా అమెరికా నీతి శాస్త్రాలను-ఎక్కువగా పాలించాడు భార్య పట్టుదల వల్లనే ఆయన థామస్ జఫర్సన్ రాజనీతిజ్ఞత, అబ్రహాం లింకన్ సాధారణ జీవితాన్ని ఆకళింపు చేసుకొన గలిగాడు.

జనరల్ చాంగ్-కై-షేక్‌కు భార్యఅంటే అత్యంతప్రేమ. మేడమ్ చాంగ్-కై-షేక్ భర్తకు మార్గ నిర్దేశిక; ఆమె ఆయన అనుగామిక.

ఉత్తర దిశలో కమ్యూనిస్టులు తిరుగుబాటు లేవదీసినప్పుడు చాంగ్ అక్కడకు వెళ్ళారు. ఆయనతోబాటు ఆమె కూడా వెళ్ళింది. అక్కడ కటీలాలో తలదాచుకొంటూ, రోడ్లప్రక్కల జీవితాలను వెళ్ళదార్చవలసివచ్చింది. అయినా ఆమె ఆత్మస్థైర్యం చలించి ఎడగదు. అక్కడ ఆమె ఎన్నో కష్టాలను ఎదుర్కొంది.

అప్పట్లో చైనా ఉత్తర దేశ వాసుల స్థితి హృదయ విదారకంగావుంది వారిలో ఇంకా మూఢనమ్మకాలు, అజ్ఞానం, ప్రాచీన ఆచారాలు బూజుకట్టుకునే ఉన్నాయి. వారిలో ప్రాచీన సంస్కృతి యథార్థ రూపంలో రూపొందించడానికి మేడమ్ చాంగ్ నడుం కట్టింది.

దినదిన ప్రవర్ధమానంగా మేడమ్ చాంగ్ కార్యరంగం విస్తృత రూపం దాల్చుతూ వచ్చింది. దేశంలో నైతికబలం ఐక్యత, ప్రియత్వం, న్యాయప్రియత, నిర్భీకత అన్నవే ఆ ఎదిగిన కర్తవ్యాలు. వీటితో పాటు సాదాసీదా, సదాచారం ప్రాధాన్యతవల్ల కూడ నొక్కి చెప్పబడింది. అంటే పిగరెట్లు, సల్లకుండు, బొగాకు మొదలయిన మాదక పదార్థాలను ఉపయోగించకూడదని ప్రబోధించింది.

ప్రజా జీవితాన్ని వికాసోన్ముఖం చేయదానికి, వారికి సభ్య జీవితం అలవర్చడానికి మేడమ్ చాంగ్ తన భర్తతో సమస్త చైనా దేశం సంచారం చేసింది. ఇల్లిల్లు, సందు సందులు, గ్రామ గ్రామం తిరిగి ఆమె అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా అవగాహన చేసికొంది. ప్రభుత్వ అధికారులు కూడా పోలేని మధుర గ్రామాలకు, అటవిక ప్రదేశాలకు, పర్వత సానువులలో వున్న జనవదాలకు ఆమె ఎన్నో కష్టాలు కోర్చి వెళ్ళింది ఆర్థిక వికాసం, ఆరోగ్య సంరక్షణ, వ్యాపార మార్గోన్నతి. నూతన ఆవిష్కరణలు మొదలైన వాటి వల్ల అక్కడి ప్రజలలో శ్రద్ధాసక్తులు రేగ్గిళ్ళాయి.

ఒక పర్యాయం-1936లో-జనరల్ చాంగ్ కై-షేక్ కమ్యూనిస్టుల చేతులలో షాంసీ ప్రాంతంలో చిక్కుకున్నారు. ఆలా జరగడం ఆయనకు ప్రాణాపాయ స్థితికి దారి తీసింది. క్షణంలో మెరుపులా ఆ వార్త సర్వత్రమంతా ఈముకొంది. నాన్‌కింగ్‌కు కూడా ఈ వార్త చేరింది. అక్కడి ప్రజా సీకమంతా తల్లిడిల్లిపోయింది కాని ఈ వార్త విని మేడమ్ చాంగ్-కై-షేక్ ఎంత మాత్రం కలవరపడకుండా గంభీరతను ప్రదర్శించింది

ఆమె ధైర్యాన్ని విడనాడలేదు. రేడియో ద్వారా ప్రజాసీకాన్ని ధైర్య స్థయిర్యాలతో కాంతిగా వుండమని ప్రబోధించింది. ప్రజా శ్రేయస్సుకు భంగం వాటిలే పని ఏదీ చేయవద్దని శత్రువర్గాలను కోరింది.

ఆ వెంటనే ఆమె సమావేశంలో తన సోదరుడయిన టి వి సుంగ్, మరొక అమెరికా మిత్రుడ్ని వెంట పరిచికొని షాంసీ వెళ్ళింది. శత్రువుల శిబిరంలో చొరబడడానికి పూర్వం ఆమె తన అమెరికన్ మిత్రునికి ఒక పిస్తోల్ ఇచ్చింది, శత్రువు ఎవరైనా ఆమెపట్ల గౌరవాతిశయంగా వ్యవహరించినట్టయితే వెంటనే ఆతడ్ని కాల్చివేయమని దృఢంగా—అదేక పూర్వకంగా చెప్పింది.

మేడమ్ చాంగ్-కై-షేక్

ఆమె అద్భుత ధైర్యాన్ని చూసి శత్రువులు సైతం ముగ్ధులయ్యారు. ఆమెను తన భర్త సమీపానికి వెళ్ళడానికి శత్రువులు అనుమతించారు

జనరల్ చాంగ్-కై-షేక్ ఆమెను తన గదిలో చూడగానే దిగ్భ్రాంతి చెందాడు.

"ఇక్కడ కెదుకొచ్చావు?" అన్నాడు

"ఎందుకా— మిమ్మల్ని చూడాలని!" అని చిరునవ్వుతో సమాధానం ఇచ్చింది మేడమ్ చాంగ్ కొంతసేపు బాలికవలె

జనరల్ చాంగ్ నేత్రాలు అశ్రువులతో నిండిపోయాయి, అతడు భగవంతునికి ధన్యవాదాలర్పించాడు

భార్య చాతుర్యం. దూరదృష్టి ధైర్య-సాహసాలవల్ల జనరల్ చాంగ్-కై-షేక్ ప్రాణాలు దక్కాయి.

యుద్ధం ప్రారంభం కావడానికి ముందు వరకు మేడమ్ చాంగ్ తన భర్తకొరకు ఉపన్యాసాలను వ్రాసి ఇచ్చేది. ఆయన ఉత్తరాలను టైప్ చేసేది. రాజకీయ విషయాలలో సలహాలను ఇచ్చేది.

ఆమె ఇంగ్లీషు, ఫ్రెంచి భాషలలో తక్కువ విద్యనీయజీ అందునే ఇంగ్లండ్, ఫ్రాన్స్ దేశస్థులతోనైనా జనరల్ చాంగ్‌ను దర్శించడానికి వస్తే మేడమ్ చాంగ్ దుబాషీగా వ్యవహరించేది.

చైనాను గూర్చి ఆమె ఎన్నో గ్రంథాలను ఇంగ్లీషులో వ్రాసింది. వాటిలో "చైనా ఎట్ వార్ రోడ్డు" అనే గ్రంథం ప్రపంచ ప్రసిద్ధి పొందింది. ఈ గ్రంథంలో చైనా సాంఘిక జీవితంలోని అనేక సమస్యలను ఆమె సజీవంగా చిత్రించింది, అనేక సమస్యలకు పరిష్కామార్గాన్ని సయితం సూచించింది.

చైనా - జపాన్ యుద్ధం రోజులలో మేడమ్ చాంగ్ యోగ్యత కార్యదక్షత, సాహసం ప్రదర్శించడానికి ఎంతో అవకాశం చిక్కింది. ఆ కాలంలో చైనా సైన్యవిభాగాన్ని ఆమె వ్యయంగా చూచేది. ఆమె మంత్రిణిగా పనిచేసింది. ఆమె కార్య పటుత్వం, సాహసంచూసి అందరూ ఆశ్చర్యచకితులయ్యేవారు. ఒకసారి ఆఫీసు పనులలో నిమగ్నమైవుంటే మరొకసారి రణరంగంలో సైన్యాలమధ్య కనబడుతూ వుండేది.

ప్రస్తుతం చాంగ్ దంపతుల భాగ్య గగనపరిధిలో కాదుమబ్బులు కమ్ముకొన్నాయి, విప్లవ మూకలతో స్నేహం చైనా సాంఘిక, రాజకీయ రంగాలలో గొప్ప మార్పులను తీసికొని వచ్చింది. ఆ ఆదర్శ దంపతులశక్తి మూర్ధన్యస్థితిలో వుంది. చాంగ్ దంపతులు పార్శ్వాభాదీవులలో జీవితాలను వెళ్ళదీస్తున్నారు. భవిష్యత్ గర్భంలో ఏమిదాగి వున్నదో ఎవరి తెరుక?



టేబుల్ క్లాత్‌కు డిజైన్
—కడలి సూర్యారావు, విజయవాడ.

మహిళల ప్రస్తుత కర్తవ్యం

ప్రస్తుతం మన దేశం శత్రువును ఎదిరించి, దేశ రక్షణకు అయత్నపడు తున్నది. ఇందుకు అన్ని రంగాలలో పురోభివృద్ధి అత్యవసరం. ప్రభుత్వం అన్ని మార్గాల ద్వారా ఆర్థికంగా పుంజుకొంటున్నది.

శాంతి, అహింసలను కోరి పురోభివృద్ధి సత్యతను ఆశించే మనం అన్నివిధాలా ప్రభుత్వానికి అండగా నిలబడి మన స్వాతంత్ర్యాన్ని, స్వేచ్ఛను పరిరక్షించుకోవాలి

శ్రీమతి
కన్నెకంటి పార్వతీదేవి

ఈ ఆత్యయికస్థితిలో మన బాధ్యత ఏమిటి? మనం యుద్ధం చేస్తామా? కత్తులు దూస్తామా? తుపాకులు చేపడతామా? అని అడిగే వారు లేకపోలేదు.

మనం కొంత త్యాగంచేసి స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాలి ఇందుకు అనేక మార్గములున్నవి మానవసేవ మన ధ్యేయంగా భావించాలి. అదే మాధవసేవ అవుతుంది ఆభాగ్యులు, రోగార్తులు, పతితలు మొదలగువారిని ఆదుకోవాలి, దేశమే సార్వజనీన కుటుంబంగా మనం భావించాలి ఏ రంగంలో అయినా సరే సేవచేయడానికి ప్రభుత్వంతో సహకరించడానికి ముందుకు రావాలి.

ముఖ్యంగా ఆర్థికరంగం పటిష్ఠమయితే మన ఇండుకు ఆర్థికంగా పటిష్ఠమైతే మనగ్రామం పటిష్ఠమౌతుంది. అలానే జిల్లాలు, రాష్ట్రాలు, దేశమూ అవుతాయి. రంగంలో పురుషులకన్న మహిళల కీలక పాత్రవున్నది. పొదుపుగా, అదుపుగా వాడడంలో మన బాధ్యత యెంతో వున్నది. ఇందువలన ఖర్చు తగ్గడమేకాక దేశవనరులకు తోడ్పడగలం. ఈ విధంగా ప్రతి పనిలోను మనం దేశ రక్షణకు తోడ్పడగలం.

ముఖ్యంగా మన విశ్రాంతి సమయాన్ని సద్వినియోగపరచుకోవాలి. సోమరితనాన్ని దూరమహాపాలి ఆ సమయంలో ఆటలేర వరిశ్రమలను అభివృద్ధి పరిస్తే అది ఎంతో సహాయకారి కాగలదు. నూలు వడకడం చిప్పకు కట్టడం. అప్పడాలు చేయడం. మొదలైనవికూడా చేయవచ్చు.

ఈ పనులు చేయడం తమ గౌరవానికి భంగకరం అనుకోనవసరం లేదు.

ఈ విధంగా అందిలా మనిచుకొన్న మనం ప్రతి సోదరి తనను తాను గుర్తించుకొని. తన గృహాన్ని చక్కబరచుకొని శాంతి సౌఖ్యాలను ఆకట్టుకొని తన దేశానికి శాంతి-సౌఖ్యాలను కలిగించాలి.

భావి భారత రాజ్యాంగనేతలుగా మన పంతానికి దేశభక్తి ఉగ్గుతో రంగరించాలి మనం ఉత్సాహంతో పనులు దిగించి ముందడుగువేస్తే మనదేశం సర్వ సంపదలతో తులతూగుతుంది శాత్రవుల గుండె లదురుతాయి.

మహిళల ప్రస్తుత కర్తవ్యం

ప్రస్తుతం మన దేశం శత్రువును ఎదిరించి, దేశ రక్షణకు అయత్నపడు తున్నది. ఇందుకు అన్ని రంగాలలో పురోభివృద్ధి అత్యవసరం. ప్రభుత్వం అన్ని మార్గాల ద్వారా ఆర్థికంగా పుంజుకొంటున్నది.

శాంతి, అహింసలను కోరి పురోభివృద్ధి సత్యతను ఆశించే మనం అన్నివిధాలా ప్రభుత్వానికి అండగా నిలబడి మన స్వాతంత్ర్యాన్ని, స్వేచ్ఛను పరిరక్షించుకోవాలి

శ్రీమతి
కన్నెకంటి పార్వతీదేవి

దుబారా ఖర్చులు

నవనారీమణులు అనుకరణ విద్యలో అగ్రగణ్యులు. సినిమాలు చూచి, ఇరుగు పొరుగమ్మలను చూచి అంతువంతువేసి అనుకరణల నలవరచుకొనడం వారి నైజం.

"వక్కింటి పార్వతమ్మగారు కొత్తరకం గాజులు చేయించారు, ఎంత బాగున్నాయనీ!" అని చల్లగా అంటేస్తుంది భార్య - ఆఫీసు నుంచి అలసి సొలసి అప్పుడే వచ్చిన భర్తకు. ఆ మాటలోనే వుంది ఆలాంటివి తనకూ కావాలనే అర్థం.

తన కొచ్చే కొద్ది జీతంతో ఇస్త్రీకోసం పరమ సాగించే మధ్యతరగతి భర్తకు. భార్య మీద కూడా ఇలా అడుగుతారే స్నేహితులతో కలసి సరదాగా సినిమాకెళితే వాళ్ళ అర్థువాళ్ళనేభరించుకోమనడం మనకుమధ్యతరగ ఉటుం దటంరా?" అని జవాబిస్తాడు ఈ సమాధానంతో పాపం ఆ మగరాయడు విత్తరబోతాడు.

మాడరన్ ఫ్యాషన్స్ శకటం అమలువర్తనంలో కొందరు అడువారిది అందెసేసినచేయి తలకట్టుమంచి మొలకట్టు వరకు ఏదో ఒక ప్రత్యేకత చూపాలనే దోరణే ఇక టాయిలెట్ విషయంలో ఎరే సరి! గడవదాటి కదలాలంటే టాయిలెట్ చేయాలి. ఇంట్లో తగలమోత బయట పల్లకీల మోత! అదనపు సాంసారిక జీవితానికి తగునా, తగదా అన్న ఆలోచనే వీరిలో మృగ్యం.

ఈ విధంగా అడువారు ఆర్థంలేని అంతులేని కోరికలు, పరదాలు, ఫ్యాషన్లు అలవరచుకొని వాటిని తీర్చవలసి భారం భర్త మీద వేసి, వారిని అయోమయావస్థలో పడవేయడం ఆ భార్యలకుమాత్రం శ్రేయస్కరమా? సంసారరథానికి భార్యాభర్తలు రెండు చక్రాలలాంటివా రదటారకదా! రెండు చక్రాలు సమంగా పడితేనే రథం తిన్నగా బాటపై తక్కువగా సాగుతుంది.

ప్రతి ఆధునిక యువతీ తనకెన్ని కోర్కెలున్నప్పటికి కుటుంబ ఖర్చులు, రాబడి దృష్టిలో వుంచుకొని భర్త మనసుకు నొప్పి తగలకుండా వుండేట్టు వర్తిస్తే ఆ సంసారం స్వర్గతుల్య మవుతుంది.

బొంబాయిలో శ్రీ కోరాడ బృందం నాట్య ప్రదర్శనలు

పండిట్ రవిశంకర్ ప్రశంస

బొంబాయి, ఆగస్టు 19— ప్రఖ్యాత అంతర్జాతీయ నర్తకులు నాట్యాచార్య కోరాడ తమ బృందంతో బొంబాయి తేజ్ పాల్ థియేటరులో భారత సంగీతపరిషత్ అధ్వర్యాన కూచిపూడి నాట్య ప్రదర్శనా లిచ్చారు. ప్రపంచ ప్రఖ్యాత సితారా వాయిద్య నిపుణులు పండిట్ రవిశంకర్ నాట్య ప్రదర్శనానికి అధ్యక్షత వహించారు.

శ్రీ కోరాడ పతంజలి కృత తాండవాష్టకంతో నాట్య ప్రదర్శనం ప్రారంభించారు. కుమారి జయశ్రీ బాలగోపాల తరంగమును ప్రేక్షక హృదయ రంజితముగా నాట్యమాడెను. ఇందు శుంభ నృత్యము మిక్కిలి ఆకర్షింపబడినది.

ప్రఖ్యాత కూచిపూడి యక్షగాన నటుడు శ్రీ కోరాడ పరిత్రలో శ్రీ కోరాడ పాత్రధారి అనిపించి, తన హావభావ ముద్రలనయములో తాండవ శైలి నృత్యం ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందారు నారసింహునిగా శ్రీ మణికుమార్ ప్రహ్లాదునిగా శ్రీ లక్ష్మణరావుగార్ల ప్రదర్శనము కొనియాడదగినది. భామ కలాపమున నందుకుమారి జయశ్రీ సత్యభామగా పాత్రలో జీవించినదని పండిట్ రవిశంకర్ కొనియాడారు.

ప్రదర్శనానంతరం శ్రీ కోరాడ బృందమును పండిట్ రవిశంకర్ ప్రశంసించి పుష్పగుచ్ఛములతో సత్కరించారు. నే వర్ష గాయకుడు శ్రీ కిల్లాడ సత్యనం ప్రత్యేకంగా అభినందించారు.

ఉండ్రాజవరం హైస్కూల్ అభివృద్ధికి కృషి

విద్యాశాఖాధికారి హామీ

ఉండ్రాజవరం, ఆగస్టు 19— శ్రీమతి వల్లిన వెంకటపరమ్మ పరిషత్ ఉన్నత పాఠశాల సాంవత్సరిక పరీక్ష జరిగిన సందర్భంలో ఎ. మల్లికార్జునుడు (జిల్లా విద్యాశాఖాధికారి, తణుకు) అధ్యక్షతన సభ జరిగింది.

ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. సత్యనారాయణమూర్తి పాఠశాల అభివృద్ధిని సంక్షిప్తంగా తెలియజేశారు. పాఠశాలకు రికగ్నిషను యిప్పించవలసినదిగాను. ఎన్. ఎస్. ఎల్. పి. పరీక్ష కేంద్రాన్ని ఈ పాఠశాలకు ఏర్పాటు చేయవలసినదిగాను, స్థానిక ఎలిమెంటరీ స్కూలుకు కూడా తగినవసతి ఏర్పాటు చేయవలసినదిగాను అభ్యర్థించారు.

శ్రీ మల్లికార్జునుడు పై విషయాలకు ప్రభుత్వ సహాయం ఏర్పాటు చేయగలమని వాగ్దానం చేశారు.

శ్రీయుతులు బూడుగువల్లి చిన కృష్ణమూర్తి, జోగవల్లి బావయ్య, గన్నమని సత్యనారాయణ, కంటిపూడి బావన్న, శ్రీమతి జజ్జవరపు కన్యారత్నంగారలు బాలబడోద్యమమునకు ఒక్కొక్కరు నూరు రూపాయలు యిచ్చి జీవిత సభ్యులుగా చేరడానికి అంగీకరించారు.

శ్రీ సింహాద్రి అంకినీడుగారి కుమార్తె శ్రీ సూరమ్మ పాఠశాల భవన నిర్మాణానికి వెయ్యి రూపాయలు యివ్వడానికి వాగ్దానం చేశారు.

హైదరాబాద్ ఎన్. జి. ఓ. ల సహకార సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 19—ప్రభుత్వోద్యోగుల వివియోగదారుల సహకార సంఘానికి (హైదరాబాద్) 1963-64 సంవత్సరానికి ఈ దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు : శ్రీ వామనరావు అంజాల్నీ.
ఉపాధ్యక్షులు : శ్రీ ఎన్. టి. కన్నప్ప.
కార్యదర్శి : శ్రీ జి. రాజయ్య. సహాయ కార్యదర్శి : శ్రీ హెచ్ వి. అనంతరావు.

కొత్త కార్యవర్గంవారు అధికార బాధ్యతలను స్వీకరించారు.

వీరవల్లి హైస్కూలు భవనాలు

ముఖ్యమంత్రిచే 25 వ తేదీన ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 19—కృష్ణాజిల్లా వీరవల్లిలో శ్రీ లంక వీరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ భవనాలకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 25 వ తేదీ ఉదయం పదకొండుగంటలకు ప్రారంభోత్సవంచేస్తారు

విజయవాడ మునిసిపల్ ఆఫీసు నూతన భవనం

విజయవాడ మునిసిపల్ ఆఫీస్ నూతన భవనాలకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 25 వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు.

తదుపరి అయన శ్రీశైలం వెడతారు.

కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ భవనం శంకుస్థాపన

కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ హాల్ నూతన భవనానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 26 వ తేదీన శంకుస్థాపన చేస్తారు.

అదే రోజు సాయంత్రం ఆయన జిల్లా పరిషత్తు అసెంబ్లీ హాల్‌కు ప్రారంభోత్సవం చేస్తారు.

ఆదోని సిండికేట్ బ్యాంకి

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి 27 వ తేదీన ఆదోనిలో సిండికేట్ బ్యాంకి నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేస్తారు

అదే రోజున పేల్లిలో పీడనిర్యాస్థులు హాస్టల్‌కు ఆయన ప్రారంభోత్సవం చేస్తారు.

చిట్యాల గ్రంథాలయం అభివృద్ధి సంఘం

కొయ్యల గూడెం, ఆగస్టు 19 — చిట్యాలలో శ్రీ తానికి వెంకటరత్నం గారిచే స్థాపించబడిన సమితి గ్రంథాలయంలో శ్రీ గద్దే గంగరాజుగారి అధ్యక్షతను సమావేశం జరిగినది.

శ్రీ తానికి వెంకటరత్నం సమావేశమును ప్రారంభిస్తూ ప్రజలందరూ గ్రంథాలయం అభివృద్ధికి పాటు పడవలెనని విరాళములు విరివిగా ఇవ్వవలెనని కోరారు శ్రీయుతులు గద్దే తుంద్రయ్య, గద్దే వెంకట్రావు, కొండెపాటి వెంకట్రావు, నందిన సుబ్బారావు, గద్దె నారాయణరావు గార్లు గ్రంథాలయం అభివృద్ధి గురించి మాట్లాడారు.

ఈ క్రింది వారితో నూతన గ్రంథాలయం అభివృద్ధి సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ప్రెసిడెంట్ శ్రీ కొండెపాటి వీరకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శ్రీ గద్దే సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ యలమాటి వీరరాజు. సహాయ కార్యదర్శి శ్రీ అల్లూరి పద్మనాభం, కోశాధికారి శ్రీ నందిని గంగాధరావు.

కోటిపల్లివద్ద గోదావరి మట్టం పెరుగుదల

రామచంద్రపురం, ఆగస్టు 19— కొంటాయిలో కురిసిన భారీవర్షాలవల్ల కోటిపల్లివద్ద గోదావరి నీటిమట్టం తరిగి పెరుగుతున్నది.

నిన్న 8 అడుగులు వరదమట్టం పెరిగింది కాహనీల్లాడు. పోలీసులు, ఏర్పాట్లు చేశారు. అధికారులు తమ సిబ్బందితో కోటిపల్లి వద్ద గోదావరి కట్ట కాగకుండా తగు చర్యలు తీసుకొంటున్నారు.

కాకినాడలో శ్రీ సద్గురు జయంత్యుత్సవం

కాకినాడ, ఆగస్టు 19—కాకినాడలోని జగన్మాత సేవాశ్రమంలో ఇటీవల శ్రీ సద్గురు జయంత్యుత్సవం జరిగింది. ఉదయం పూజ, హారతి ఉపదేశములు, సాయంత్రం గోష్ఠి సంకీర్తన జరిగాయి. కులపతి శ్రీ మోతడక సత్యనారాయణ ఆహారనియమములు, యోగసాధనంతో ఆధ్యాత్మిక సాధన ఏ విధంగా వచ్చునో వివరించారు.

చేబ్రోలు లక్ష్మణరావు

విజయవాడ, ఆగస్టు 19—పశ్చిమ గోదావరి జిల్లా టీచర్స్ గిల్డు అధ్యక్షులు, స్థానిక భారికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చేబ్రోలు లక్ష్మణరావు గత వారం ఉద్యోగం నుంచి రిటైరు అయ్యారు. వీరు సమర్థ వంతులైన ప్రధానోపాధ్యాయులుగా పేరు పొందారు.

వర్గీకృత ప్రకటన

కావలెను

ఆంధ్ర విశ్వవిద్యాలయం. వాల్తేరు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాశాల వాల్తేరులో అప్లైడ్ ఫిజిక్స్ శాఖలో 130-5-170-7½-200 రూపాయల స్కేలులో డ్రాఫ్ట్స్‌మన్ పదవికి దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు : అభ్యర్థి ప్రీ-యూనివర్సిటి లేదా దానికి సమానమైనదానికంటె తక్కువ గాకుండా విద్యార్హత గలిగి, డిప్లొమా లేక మెషిన్ డ్రాయింగ్‌లో గ్రేడ్ సర్టిఫికేట్ పొందివుండాలి. గత అనుభవం గల అభ్యర్థికి ప్రాధాన్యం యివ్వబడును. అభ్యర్థులు 35 సంవత్సరాల లోపువారై వుండాలి.

7-9-63 వ తేదీ, లేదా అంతకంటె ముందుగానో దరఖాస్తులు రిజిస్ట్రార్, ఆంధ్ర విశ్వవిద్యాలయంవారికి చేరాలి. ఉద్యోగంలో వున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను పై అధికారులద్వారా సమర్పించాలి. అవసరమ

"ప్రజలలో యోచనా శక్తి పెంపొందాలి"

లేకపోతే ప్రజాస్వామ్య సమాజం అభివృద్ధి చెందలేదని ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

ప్రజల ఆలోచనా విధానం సక్రమంగా లేనిపక్షంలో ప్రజాస్వామ్య సమాజం అభివృద్ధి చెందలేదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ చెప్పారు.

లాలా లజపతిరాయ్ శతజయంతి ఉత్సవ సంఘం సమావేశంలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ, దేశంలో సర్వ సామాన్యంగా ఆలోచన స్థాయి చాలా అక్కడక్కడ వున్నదని, ఇది తనకెంతో బాధను కలిగిస్తున్నదని అన్నారు.

ఇండియా అనేక సమస్యలపై యుద్ధాన్ని ప్రకటించి విజయాన్ని సాధించినదని పెక్కుమంది మేధావులను తయారు చేసినదని అయినప్పటికి ఆలోచనా రీతుల స్థాయి పెరగలేదని ఆయన చెప్పారు.

మనలో చాల మంది పాత వినాదాలనే నేటి అర్థం లేనియక పోయినప్పటికీ వుపన్యసిస్తున్నారని ఆయన అన్నారు.

దేశంలో ఉత్పత్తి అవుతున్న పుస్తకాలు కూడా ఉన్నత ప్రమాణాలను అందుకోలేదని, ఇతర దేశాలలో పోల్చిచూచినట్లయితే పుస్తకాల ప్రచురణ విషయంలో మనం చాలా వెనుకబడివున్నామని ఆయన చెప్పారు.

ఇండియాలో ప్రచార వర్ధతులు కూడ అంత సక్రమంగా లేవని ఆయన విమర్శించారు.

లాలా లజపతిరాయ్ జీవిత చరిత్రను ప్రచురించాలన్న శతజయంత్యుత్సవ సంఘం సంకల్పాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, మనం ప్రచురిస్తున్న జీవిత చరిత్రలు చాలా నిస్సారంగా వుంటున్నవని చెప్పారు.

దేశంలో వివిధ ప్రాంతాలలో స్థాపించిన జాతీయ నాయకుల విగ్రహాలు చాలా వికారంగా వుంటున్నాయని కొన్నింటిలో అసలు వ్యక్తుల పోలికలే వుండడం లేనిదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఎవరయినా విగ్రహాన్ని స్థాపించేముందు తగిన అర్హత వున్న వ్యక్తులతో అమోదింపచేయాలని ఆయన సూచించారు.

శ్రీ లాలా లజపతిరాయ్ జయంత్యుత్సవాల సందర్భంలో ఆయన ప్రశంసించడం వల్ల ఏమీ లాభంలేదని, ఆయన ఏ ప్రయోజనాలను సాధించడానికి కంకణం కట్టుకొన్నారో వాటి అమలుకు తగు కార్యక్రమాలను రూపొందించాలని శ్రీ నెహ్రూ సూచించారు.

ప్రత్యేక సంఘం ఏర్పాటు

1965 లో లాలా లజపతిరాయ్ శతజయంత్యుత్సవాలను నిర్వహించడానికి నేడిక్కడొక సంఘం ఏర్పాటయింది.

సంఘం ప్రథమ సమావేశానికి ప్రధాని నెహ్రూ అధ్యక్షత వహించారు. ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్, హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, వాణిజ్య శాఖ మంత్రి శ్రీ రాజ్ బహదూర్ ప్రభృతులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

లజపతిరాయ్ శతజయంత్యుత్సవాల నిర్వహణకు ప్రతిపాదనలను ఉప సంఘాలను నియమించాలని సమావేశంలో నిర్ణయించారు.

ఈ ఉత్సవాలు 1965 జనవరి 28 వ తేదీనుంచి నవంబర్ 17 వ తేదీవరకు జరగాలని నిశ్చయించామని కేంద్ర సంఘం కార్యదర్శి శ్రీ అమరనాథ్ విద్యాలంకార్ చెప్పారు.

పార్లమెంటు భవనం వద్దగాని, ఢిల్లీలోని ముఖ్యమైన కూడలిలో గాని లజపతిరాయ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి సంఘం సంకల్పించింది.

బొకారో ఫ్యాక్టరీకి అమెరికా సహాయం సమస్య

వచ్చే ఏడాది పరిశీలించగలమని థామస్ మోర్గాన్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 18—బొకారోలో ఉక్కు కర్మాగారాన్ని స్థాపించడానికి $1.20 కోట్ల డాలర్ల ఋణ సహాయం చేయాలన్న ఇండియా విజ్ఞప్తిని తాము వచ్చే ఏడాది పరిశీలించగలమని అమెరికా ప్రజా ప్రతినిధుల సభలోని విదేశ వ్యవహారాల సంఘం అధ్యక్షుడు శ్రీ థామస్ మోర్గాన్ నేడిక్కడ చెప్పారు.

అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ శ్రీ డేవిడ్‌సెల్ వచ్చే ఏడాది మార్చిలోగాని, ఏప్రిల్‌లోగాని కమిటి ముందు హాజరు కాగలరని ఆయన తెలియజేశారు.

బొకారో మిల్లు స్థాపన సాధ్యంకాదని తోచిన పక్షంలో అమెరికా సహాయాన్ని నిలిపివేసే హక్కు తమ సంఘానికి కలదని ఆయన అన్నారు.

ఇటీవలే సంఘం విదేశీ సహాయం బిల్లులో ఇండియాకు 40 కోట్ల డాలర్ల ఋణ సహాయం కూడా వున్నదని అయితే దీనికి బొకారో ఫ్యాక్టరీకి ఏమీ సంబంధం లేదని ఆయన చెప్పారు.

ఆగ్నేయాసియా వ్యవహారాలలో ఇండొనీసియా హక్కు

గుర్తింపబడినట్లు ప్రెసిడెంట్ సుకర్నో ప్రకటన

జకర్తా, ఆగస్టు 18 — ఇండొనీసియా అధ్యక్షుడు సుకర్నో నేడిక్కడ మాట్లాడుతూ, ఆగ్నేయాసియాలో యుద్ధానంతర స్థితిలో కూర్చు తీసుకు రావడంలో తమ దేశంతో సంప్రతించడంలోనూ, ఈ ప్రాంతంలో శాంతి, భద్రతల పరిరక్షణ బాధ్యతలో భాగం వహించడం విషయంలోనూ ఇండొనీసియా హక్కు గుర్తింపబడినదని చెప్పారు.

మలేసియా సమాఖ్య ఏర్పాటు విషయమై మనిలాలో జరిగిన త్రిభాగ సభ సాధించిన ఫలితాలు ఇవేనని ఆయన చెప్పారు.

ప్రెసిడెంట్ సుకర్నో స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా ఇక్కడ మాట్లాడుతు పై విధంగా అన్నారు.

ఉత్తర బోర్నియో, సారవక్‌లలో మలేసియాపై ఐక్యరాజ్య సమితిచే ప్రజాభిప్రాయ సేకరణ విషయాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ ఉత్తర బోర్నియోలో ఏమి జరిగినా ఇండొనీసియా ఇప్పుడు ఏమీ మాట్లాడకుండా వూరుకోవలసి వస్తుందని చెప్పారు.

నిన్న ఇక్కడ స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా జరిగిన కవాతు సందర్భంలో మలేసియా, బ్రిటన్‌లు వ్యతిరేకంగా ప్రదర్శించిన నినాదాలపట్ల వేలాది ఇండొనీసియన్ ప్రజలు హర్షాన్ని వెలిబుచ్చారు.

మాస్కోలోని భారతీయ ప్రదర్శన

అన్నివిధాలా జయప్రదమైనట్లు వార్త

మాస్కో, ఆగస్టు 18—మాస్కోలో జరిగిన భారత జాతీయ ప్రదర్శన అన్నివిధాలా జయప్రదమైనదని మాస్కోలోని ఏ. టి. ఐ. విలేకరి తెలుపుతున్నాడు.

అధిక సంఖ్యలో ప్రజలను ఆకర్షించడంలోను, సోవియెట్ అధికారులతో కొత్త వాణిజ్యపు ఏర్పాట్లను కుదుర్చుకొనడంలోను కూడా ఈ ప్రదర్శన సత్ఫలితాన్ని సాధించిందని ఈ విలేకరి వ్రాస్తున్నాడు.

ఈ ప్రదర్శనకు ఆఖరు రోజైన నేడు వివరీతంగా జనం వచ్చారు. దీనితో మొత్తం మీద సుమారు 20 లక్షల మంది వరకు ఈ ప్రదర్శనను తిలకించినట్లయింది.

మాస్కోలో ఏర్పాటైన ఏ విదేశీ ప్రదర్శనకు యింతవరకు యింత పెద్ద ఎత్తున జనం రాలేదు.

ఇండియా నుంచి నూలు వస్త్రాలు, తోళ్లు వగైరాలు వంటి వాటి సరఫరాకు సంబంధించి కొత్త ఒప్పందాలపై సంతకాలు జరిగినవి.

ఇటీవల ఇండియా, రష్యాల మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందం కాకుండా అదివంగా తాము భారత దేశం నుంచి సుమారు రెండున్నర కోట్ల రూపాయల విలువగల తేయాకు కొనదలచినట్లు సోవియెట్ వాణిజ్య శాఖ అధికారులు సూచించారని.

ఇండియన్ టీ బోర్డుకు, ఈ ప్రదర్శనలో అది తన స్టాల్‌ను ఏర్పాటు చేసిన అద్భుతమైన తీరుకు ఇది తన విజయంగా భావిస్తున్నారు.

సిరియా-ఇజ్రాయిల్ సరిహద్దులో ఉద్రిక్తత

సమితికి డమాస్కస్ విజ్ఞప్తి

డమాస్కస్, ఆగస్టు 19—సిరియా-ఇజ్రాయిల్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితి గురించి పరిశీలించవలసిందిగా సిరియా ఐక్యరాజ్యసమితికి, నాలుగు అగ్ర రాజ్యాలకు విజ్ఞప్తి చేసిందని మొన్న ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

సిరియా సరిహద్దుల వెంబడివున్న నిర్వివాద మండలంలోను ఇజ్రాయిల్ అసాధారణంగా సేనలను కేంద్రీకరిస్తున్నదని, అనుమానాస్పదమైన తర్వాతలను కొనసాగిస్తున్నదని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ పరిస్థితిని గురించి డమాస్కస్‌లోని బ్రిటిష్, అమెరికన్, సోవియెట్, ఫ్రెంచి రాయబారులకు విదేశాంగ శాఖ వివరాలు తెలియజేసిందని కూడా ఆయన చెప్పారు.

ఈ సమాచారాన్ని సమితి ప్రధాన కార్యదర్శి ఊ థాంట్‌కు కూడా తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు.



16 వ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంలో జారీ చేసిన ప్రత్యేకమైన తపాలా బిళ్ళలు అమ్మకానికి మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ప్రారంభోత్సవం చేశారు. ఆయన పార్లమెంట్ స్ట్రీట్ పోస్టాఫీసులో రక్షణ మంత్రికి ఆ బిళ్ళలను అమ్మడం ఈ ఫొటోలో చూడవచ్చు

ప్రాంతీయపు ఇంజనీరింగ్ కళాశాలల నిర్వహణ

విదేశీ సహకారం లభింపజేయాలని కేంద్రం నిర్ణయించినట్లు మంత్రి శ్రీ కబీర్ వెల్లడి

జైపూర్, ఆగస్టు 18—

ప్రాంతీయపు ఇంజనీరింగ్ కళాశాలలకు విదేశీ సహకారాన్ని కల్పించడం ద్వారా తోడ్పడాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

కేంద్ర కాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలశాఖామంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ నేడిక్కడ పత్రికా విలేకరులతో సమావేశమై ఈ విదేశీ సహకారం పరికరాల రూపంలోను, సిబ్బంది రూపంలోను వుండగల దన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఒక కళాశాలకు ఈనిధులు ఇప్పుడు కెనెడా సహకారంఅందజేయబడుతున్నదని, అమెరికాలో మరొక కళాశాలకు కూడా ఈ సహకారం విస్తరింపబడనున్నదని ప్రొఫెసర్ కబీర్ వివరించాడు.

మొత్తం మీద దేశంలో కృషీయ, వైజ్ఞానిక అంశ నాటికి 15 ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలు వుండగలవని, వాటిలో 11 కళాశాలలు అప్పుడే ప్రారంభమైనవని ఆయన చెప్పారు.

అమెరికన్ రవాణా విమానాలు

ఈ నెలాఖరుకు ఇండియా నుంచి తిరిగి వెళ్ళిపోగలవట

న్యూఢిల్లీ, ఆగస్టు 19— గత నవంబర్ నుంచి లడాఖ్, నీఫాలలోని అగ్రశ్రేణి ప్రాంతాలకు వస్తువులను చేరవేస్తున్న అమెరికన్ రవాణా విమానాలు ఈ నెలాఖరు వాటికి ఇండియా నుంచి వెళ్ళిపోగలవని నేడిక్కడ అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

గత నవంబర్ చైనీయులు భారత భూభాగంపై దురాక్రమణ జరిపినప్పుడు భారత ప్రభుత్వం కోరికపై అమెరికా ఈ రవాణా విమానాలను పంపింది. తే మొదలయిన ఎత్తయిన ప్రాంతాలకు ఇవి సస్తువులను చేరవేశాయి.

విమానాలలోని సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించినందుకు భారత ప్రభుత్వం అమెరికన్ రాయబారి ద్వారా వాషింగ్టన్‌కు తన అభినందనలను తెలియజేసింది.

మోటారు శకటాల ద్వారా, విమానాల ద్వారా లడాఖ్, నీఫాలకు వస్తువులను సప్లయి చేసే స్థోమతు పెరగడంతో ఈ విమానాల సంఖ్యను క్రమేపీ తగ్గించారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 18— కాండ్లా వద్ద స్వేచ్ఛా వాణిజ్య మండలం మొదట అరవై ఎకరం ప్రాంతంతో ప్రారంభించబడుతుందని అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయిషా మొన్న లోకసభలో తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం ప్రెస్సుల విస్తరణ

6.38 కోట్ల ఖర్చుతో కార్యక్రమం నిర్వహణ

న్యూఢిల్లీ ఆగస్టు 19— ఇండియా ప్రభుత్వం ముద్రణాలయాల ప్రమాణాన్ని పెంచడానికి కార్యక్రమాన్ని రూపొందించాడు

ఈ కార్యక్రమం ప్రకారం తృతీయ ప్రణాళిక అఖరునాటికి ప్రింటింగ్ ప్రమాణం తొమ్మిది లక్షల పేజీల నుంచి 12.61 లక్షల పేజీల వరకు పెరగుతుంది

పాత ముద్రణ ప్రమాణం కూడా అదే కాలంలో 3 000 టన్నులవరకు పెరగగలదు

ఇండియా ప్రభుత్వం వద్దనున్న గృహ నిర్మాణ, పునరావాస మంత్రిత్వశాఖ ప్రారంభించిన కార్యక్రమాలసారంగా 6 38 కోట్ల రూపాయల ఖర్చుతో తలపెట్టిన అయిదు కొత్త ప్రెస్సులు పూర్తి కావస్తున్నాయి

కొత్త ముద్రణాలయాలను స్థాపించినప్పుడు ఢిల్లీలో ఒక ప్రెస్‌ను పార్లమెంటరీ పనులకు పూర్తిగా వినియోగించడానికి వీలు వుంటుంది. ఈ ప్రెస్ నిర్మాణం పూర్తి అయినప్పుడు పార్లమెంటుకు సంబంధించిన అచ్చు పనులను ఏ రోజుని ఆ రోజున పూర్తిచేయడానికి అవకాశం కలుగుతుంది.

ఇండియా ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమం ప్రకారం కోయంబత్తూరు, కొట్టాయం (కేరళ), న్యూఢిల్లీలలో కొత్త ప్రెస్సులను నెలకొల్పుతారు.

ఇండియాలోని చైనా సాంస్కృతిక సంస్థలు

భారత ప్రభుత్వాధికారులు నాశనం చేస్తున్నట్లు పెకింగ్ ఆరోపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19—ఇండియాలోని చైనా సాంస్కృతిక సంస్థలను భారతీయ అధికారులు నాశనం చేస్తున్నారని. వాటిలోని సిబ్బందిని హింసిస్తున్నారని పెకింగ్ ప్రభుత్వం మొన్న ఆరోపించింది.

ఉత్తర సరిహద్దు ప్రాంతాలలో భారత ప్రభుత్వం పెద్ద ఎత్తున చైనా జాతీయులను అరెస్టు చేసినట్లు ఇటీవల ఇండియా నుంచి స్వదేశానికి వచ్చిన చైనీయుల మూడవ జట్టులోని వారు వెల్లడించినట్లు పెకింగ్ ప్రభుత్వం పేర్కొన్నది.

ఇండియాలోని చైనా జాతీయుల ఆస్తులను తంగ్‌కై షేక్ అనుయాయులకు బదలాయిస్తున్నట్లు కూడా చైనా ఆరోపించింది.

పార్టీ నుంచి ఫెర్హత్ అబ్బాస్ బహిష్కరణ

అల్జీర్స్, ఆగస్టు 19— అల్జీరియా రాజకీయ ప్రభుత్వం మాజీ ప్రధాని శ్రీ ఫెర్హత్ అబ్బాస్‌ను పాలకపక్షమైన జాతీయ విమోచన సమాఖ్య(ఎఫ్.ఎల్.ఎన్.) నుంచి మొన్న బహిష్కరించారు.

నేషనల్ అసెంబ్లీ స్పీకర్‌గా తాను రాజీనామా చేసినట్లు శ్రీ అబ్బాస్ మొన్న ప్రకటించారు.

ప్రభుత్వం రూపొందించిన రాజ్యాంగం ముసాయిదాతో తాను ఏకీభవించలేనని శ్రీ అబ్బాస్ తన లేఖలో తెలియజేశారు.

ఇండియన్ ఆర్మీ విస్ట్రిబ్యూటివ్ సర్వీస్ వర్గాలలో అలిండియా అగ్రికల్చర్ సర్వీసును ఏర్పాటు చేయాలని ఇండియా ప్రభుత్వం ప్రతిపాదించినట్లు బెంగుళూరు వార్త.

నైతిక పునరుద్ధరణ బృందం పర్యటన

అక్టోబర్ రెండవ తేదీన ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 19— నైతిక పునరుద్ధరణావశ్యకతగురించి ప్రబోధం చేస్తూ వంద మందితో కూడిన ఒక బృందం దేశంలో ఎనిమిది వారాల పాటు పర్యటన జరపగలదని తెలియవచ్చింది.

అక్టోబర్ రెండవ తేదీన గాంధి జయంతి నాడు కన్యాకుమారి నుంచి బయలుదేరనున్న ఈ బృందంలో కొందరు కేరళ కాంగ్రెసు శాసన సభ్యులు కూడా వుంటారు.

మహాత్మా గాంధీ మనుమడు శ్రీ రాజ మోహన్ గాంధీ, కేరళ కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ పి సి చెరియన్ ఈ యాత్రను ఏర్పాటుచేస్తున్నారు.

ఈ బృందం బస్సులో కేరళ, మైసూరు, మద్రాసు, ఆంధ్ర, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్‌లలోపర్యటన జరిపిన తర్వాత నవంబర్ 17 వ తేదీన ఢిల్లీ చేరుతుంటుంది. నవంబర్ 24 వ తేదీన ఇక్కడ నైతిక పునరుద్ధరణ ప్రచార సమావేశం ప్రారంభమౌతుంది.

కమ్యూనిస్టు చైనా

ప్రమాదకరమైనదని నిరూపించడానికి శ్రీ క్రుశ్చెవ్ ప్రయత్నం

వాషింగ్టన్, ఆగస్టు 19 — అణ్వస్త్ర రీతుల నిషేధం ఒప్పందంపై సంతకం చేయడానికి చైనా అంగీకరించక పోవడం విషయాన్ని ప్రపంచ ప్రజలందరికి రుజువు చేయాలని సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చెవ్ భావిస్తున్నారని అమెరికా విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ అవెరెల్ హారిమన్ మొన్న రాత్రి ఇక్కడ చెప్పారు

ఫ్లోరిడాలోని ఏస్సాంతేరు దాలలో టెలివిజన్ సమిత్తు రికార్డ్ చేసిన టెలివిజన్ కార్యక్రమంలో శ్రీ హారిమన్ ప్రసంగిస్తూ అణ్వస్త్ర యుద్ధం పట్ల క్రుశ్చెవ్ వైముఖత్వం చూపుతున్నా, ఈ విషయం గత ఆరునెలలలోపల ఏర్పడిన క్యూబా సంక్షోభంవల్లనే తెలిసిపోయినదని అన్నారు

అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందంపై ప్రతిఒక్కరూ సంతకం చేయాలని రష్యా కోరుతున్నదని, అయితే సంతకం చేయడంలో విఫలమైన చైనా మరింత ప్రమాదకరమైనదని విరూపించడానికి రష్యన్లు ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు.

ఇలా చేయడం ద్వారా ప్రపంచంలోని ఇతర కమ్యూనిస్టు పార్టీల సానుభూతిని చూరగొనడానికి మాస్కో యత్నిస్తున్నదని ఆయన వివరించారు.

ఇరాక్, సిరియాలకు ఋణ సౌకర్యాలు

చైనా కల్పించగలదట

కయిరో ఆగస్టు 18— ఇరాక్, సిరియాలకు పెద్ద మొత్తాలను ఋణాలుగా ఇవ్వగలనని చైనా తెలియజేసినట్లు ఇక్కడి అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

మధ్య ప్రాచ్యంలో సోవియెట్ యూనియన్ వలుకుబడిని దెబ్బతీయడానికై చైనా యీ సూచన చేసినట్లు దౌత్య పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు

జాతి పునర్నిర్మాణంలో కార్యక్రమ పరిశీలన విధానావశ్యకతపై ఆగస్టు 31 వ తేదీ నుంచి మూడురోజులపాటు న్యూఢిల్లీలో సర్వేస్థాయి జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ మంత్రుల రాజీనామాలు

ఎ. ఐ. సి. సి. తీర్మానం దృష్ట్యా ముఖ్యమంత్రికి సమర్పించినట్లు వార్త

హైదరాబాద్, ఆగస్టు 18 —

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సభ్యులందరు ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డికి తమ రాజీనామాలను అందజేసినట్లు తెలియవచ్చింది.

సీనియర్ కాంగ్రెస్ వాదులందరు అధికార పదవులకు రాజీనామాలు ఇచ్చి పార్టీ కార్యకలాపాలకు పూర్తి కాలాన్ని వినియోగించాలన్న శ్రీ కామరాజ్ ప్రతిపాదనను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆమోదించిన దృష్ట్యా ఈ రాజీనామాలు సంభవమైనవి

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తన రాజీనామా లేఖను ఇది వరకే ప్రధాని నెహ్రూకు పంపించారు.

ఎ. ఐ. సి. సి తీర్మానం దృష్ట్యా వివిధ రాష్ట్రాల మంత్రులు ఇదివరకే తమ రాజీనామాలను అందజేశారు అయితే నేటివరకు ఆంధ్ర మంత్రులు రాజీనామా యివ్వకపోవడం ఇక్కడ వారికి ఆశ్చర్యాన్ని కలిగించింది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు గాంధీభవనలో మొన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తూ ఈ విషయాన్ని ప్రస్తావించి ముఖ్యమంత్రి తప్ప మిగిలిన మంత్రులు లెవరూ రాజీనామా చేయడానికి ముందుకు రావక పోవడం విచారకరమని అన్నారు.

బహుశా "ఈ మందలింపు" ఫలితంగానే మంత్రులు రాజీనామా ఇచ్చినట్టు ఇక్కడ అభిప్రాయపడుతున్నారు.

ఉప యెన్నికలో మార్క్సిస్ట్ ప్రభుత్వానికి విజయం

స్ట్రాట్‌ఫోర్డ్-ఆన్-అవాన్ ఆగస్టు 18— ప్రొఫ్యూమో అపరాధం జరిగిన తర్వాత ఏర్పాటు చేసిన ఉప యెన్నికలో మార్క్సిస్ట్ ప్రభుత్వం విజయాన్ని పొందింది.

షేక్స్పియర్ జన్మస్థానమైన వార్విక్ షైర్ పట్టణం పార్లమెంటరీ నియోజక వర్గం నుంచి ఈ ఉప ఎన్నిక జరిగింది.

బొంబాయి మునిసిపల్ కార్మికుల సమ్మె

ఉద్యమ నాయకులతో ముఖ్యమంత్రి చర్చలు

బొంబాయి, ఆగస్టు 18 — ఏడు రోజులుగా జరుగుతున్న బొంబాయి మునిసిపల్ కార్మికుల సమ్మె సందర్భంలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కవలంపార్, ఆయన మంత్రి వర్గ సభ్యులకు సోషలిస్టు నాయకుడు శ్రీ రాజ నారాయణ్ సింగ్ ఆయన సహచరులకు మధ్య నేడు అయిదుగంటల సేపు చర్చలు జరిగినవి

అయితే ఈ చర్చలలో ఎట్టి నిర్ణయం కిసికొనబడలేదు.

నేటి చర్చల అనంతరం ముఖ్యమంత్రి కమంచి ఒక ప్రకటన వెలువరించింది.

కార్మికులు ముందుగా సమ్మెను విరమించుకొనాలని సమ్మెదారుల నాయకులు ఈ వ్యవహారాన్ని తనకు విడిచిపెట్టాలని తన శక్తి కొద్దీ తాను ఈ సమస్యా పరిష్కారానికి సానుభూతితో యత్నించగలనని ఆయన ఈ ప్రకటనలో తెలిపారు.

రేపు కార్మికుల నిర్ణయం

బొంబాయి మునిసిపల్ కార్మికుల సమ్మె పట్ల సానుభూతి సూచకంగా సుమారు ఇరవై వేల మంది రేపు కార్మికులు రేపు ఉదయం ఎనిమిది గంటల నుంచి ఈ నెల 21 వ తేదీ ఉదయం వరకు సమ్మె చేయనున్నట్లు బొంబాయి రేపు కార్మికుల యూనియన్ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి నేడు ప్రకటించారు

విజయవాడలో పన్నులు

గత పదేళ్లలో 46 లక్షల రూపాయల మేరకు పెరిగినట్లు కమిషనర్ నివేదికలో వెల్లడి

సుమారు 59 లక్షలు బకాయిలు వున్నవట

విజయవాడ, ఆగస్టు 18—

విజయవాడలో పన్నులు గత పది సంవత్సరాల కాలంలోను దాదాపు 46 లక్షల రూపాయల మేరకు పెరిగినవని, అయితే 59.5 లక్షల మేరకు బకాయిలు వున్నవని మునిసిపల్ కమిషనర్ శ్రీ బషీర్ అహమ్మద్ 1962-63 సంవత్సరానికి ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు,

పది సంవత్సరకాలంలోను పన్నులు చాలా మందకొడిగా వున్నవని. 59.5 లక్షల రూపాయలు బకాయిలు వుండడమే కాకుండా దీనిలో 12 లక్షల రూపాయలకు కాలదోషం పట్టినదని నివేదికలో తెలియజేశారు.

స్పెషల్ ఆఫీసర్ల కాలంలోనే బకాయిలు ఎక్కువ వున్నవని. 1961 - 62 లో 42.28. లక్షల రూపాయలు పన్నులు కావలసి వుండగా 8 44 లక్షల రూపాయలుమాత్రమే వసూలు రినవని నివేదికలో వివరించారు.

ఈ ఏడాది 141 వేల రూపాయలకు కూడా కాలదోషం పట్టినదని మునిసిపల్ విద్యుచ్ఛక్తి సంస్థను ప్రభుత్వం స్వాధీనం చేసికొన్నందువల్ల 1.4 కోట్ల రూపాయలు నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించవలసి వున్నదని నివేదికలో పేర్కొన్నారు.

పాఠశాలల దుస్థితి

మునిసిపల్ పాఠశాలలకు పరిశీలన భవనాలు లేవని, వెలుతురు కూడా రానివి కనీస సౌకర్యాలు భవనాలలో ప్రస్తుతం అవి వున్నాయని, పట్టణంలో వున్న 83 ప్రాథమిక పాఠశాలలలో 26 మాత్రమే మునిసిపల్ భవనాలలో నిర్వహించబడుతున్నవని, మంచి భవనాలు లేని పక్షంలో విద్యాశోధన కష్టమని నివేదికలో తెలియజేశారు.

న్యూఢిల్లీకు హాజరుకాగల వయస్సు వున్న 33 వేల మంది బాల బాలికలలో ప్రస్తుతం 14 వేల మంది మాత్రమే చదువుకొంటున్నారని నివేదికలో వెల్లడించారు

పాఠశాలలలో భవనాల నిర్మాణానికి ప్రభుత్వం సహాయం చేయాలని నివేదికలో విజ్ఞప్తి చేశారు.

మునిసిపల్ ఆసుపత్రులకు కూడా పరిశీలనయిన భవనాలు లేవని నివేదికలో తెలియజేశారు.

తుమ్మలవల్లి అడిటోరియంకు 67 వేల రూపాయలతో పునాది నిర్మాణం పూర్తి అయినదని మిగిలిన భవన నిర్మాణానికి చీఫ్ ఇంజనీర్ నుంచి నాలుగు లక్షల రూపాయల మేరకు అనుమతి లభించినదని నివేదికలో వివరించారు.

2.35 లక్షల రూపాయల వ్యయంతో మునిసిపల్ స్టేడియం నిర్మాణం సాంకేతిక కారణాలవల్ల మందకొడిగా సాగుతున్నదని. గాంధీనగరం, సత్యనారాయణపురం, దుర్గాపురం, రామానగరం పౌరుల ఉపయోగార్థం 1 69,000 రూపాయలతో రాజగోపాలాచారి మార్కెట్ నిర్మాణం ప్రారంభమైనదని నివేదికలో పేర్కొన్నారు.

నీటి బన్నుల సంఖ్యను పెంచాలని నివేదికలో కోరారు.

ఉత్తర రొడీషియాలో ఎన్నికలు

కెనెత్ కౌండా పార్టీ విజయం

మోంగూ-బరోట్సిలాండ్ ఆగస్టు18— ఉత్తర రొడీషియాలోని యునైటెడ్ నేషనల్ ఇండిపెండెన్స్ పార్టీ బరోట్సిలాండ్‌లో జరిగిన ఎన్నికలలో మొత్తం 26 స్థానాలను గెలుచుకొన్నది.

ఈ పార్టీకి శ్రీ కెనెత్ కౌండా నాయకుడు.

గోదావరికి తిరిగి వరద

ధవళేశ్వరంవద్ద నీటిమట్టం పెరుగుదల

రాజమండ్రి, ఆగస్టు 18—

గోదావరి నదికి తిరిగి వరద తగిలింది. ధవళేశ్వరం ఆనకట్టవద్ద నేటి ఉదయం 11 గంటలకు నీటిమట్టం 7 36 అడుగులు వున్నది. నిన్న సాయంకాలం 6 36 అడుగులు మాత్రమే వున్నది

రైలు వంతెనవద్ద నీటిమట్టం 53.3 అడుగులు వున్నది

రేపు సాయంకాలానికి ఆనకట్టవద్ద నీటిమట్టం 12 అడుగులకు పెరగవచ్చునని అంచనా కొంటున్నారు.

నాటక సంస్థలకు రైల్వే కన్సెషన్లు

ఇవ్వాలని అరుణోదయ నాట్యమండలి విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 18—అరుణోదయ సంగీత నాట్యమండలి కార్యవర్గం నేడిక్కడ శ్రీ ఇనటూరి కోటేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై స్థానిక ప్రభుత్వ సంగీత కళాశాలలో హిందుస్థానీ సంగీత శిక్షణకు అవకాశాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ విషయంలో ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడానికి కార్యదర్శి శ్రీ సుంకర కనకారావుకు అధికార మిచ్చారు.

నాటక సంస్థలకు రైల్వే కన్సెషన్స్ ఇవ్వాలని, విజయవాడలో నటీనటులకు శిక్షణ ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మరొక తీర్మానం చేశారు.

ప్రముఖ రంగస్థల నటుడు శ్రీ తెర్లి అప్పారావు మృతికి కార్యవర్గం తన విచారాన్ని ప్రకటిస్తూ ఆయన కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానించింది.

మండలి 18 వ వార్షికోత్సవాన్ని 1963 డిసెంబర్‌లో జరపడానికి నిశ్చయించారు. ఇందుకు తగు ఏర్పాట్లు చేయడానికి ఆర్యక, కార్యదర్శులకు అధికార మిచ్చారు.

మాస్కో సంధిని త్రోసిపుచ్చాలని అల్బేనియా విజ్ఞప్తి!

హాంకాంగ్, ఆగస్టు 19—మాస్కోలో కుదిరిన అణ్వస్త్ర పరీక్షల నిషేధం పాక్షిక ఒప్పందాన్ని త్రోసిపుచ్చాలని. వార్సా సంధి రాజ్యాలకు, సోషలిస్టుకూటం దేశాలకు అల్బేనియా ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్లు సనచైనా వార్తా సంస్థ వెల్లడించింది.

మాస్కోవంది విషయంలో చైనా ప్రజల అభిప్రాయాన్ని అల్బేనియా ప్రభుత్వం హృదయపూర్వకంగా సమర్థిస్తున్నదని ఇది పేర్కొన్నది.

పెత్తందారు

"స్మారకచిహ్నం"

డెల్టా గన్నవరంలో పంచదార ఫ్యాక్టరీ

సహకార పద్ధతిపై నెలకొల్పాలని పుల్లేటికుర్రు సమితి అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) అంబాజీపేట, ఆగస్టు 19—

డెల్టా గన్నవరంలో సహకార పంచదార ఫ్యాక్టరీని నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతూ పుల్లేటికుర్రు పంచాయతీ సమితి రెండవ స్థాయీ సంఘం ఏకగ్రీవంగా తీర్మానించింది.

పుల్లేటికుర్రు సమితి రెండవ స్థాయీ సంఘమైన సహకార గృహ నిర్మాణశాఖల స్థాయీ సంఘం 16 వ తేదీన సమితి అధ్యక్షుడు శ్రీ దారపురెడ్డి వెంకట రామారావు అధ్యక్షతన సమావేశమైంది.

శాసన సభ్యుడు శ్రీ నైనాల గణేశ్వరరావు సమితి కాంగ్రెస్ పార్టీ వీప్ వీప్ శ్రీ మంతెన రామకృష్ణవర్మ అనే బొజ్జిరాజు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

విస్తరణాధికారులు సమితిలోని గ్రామాలలో తిరుగునపుడు ఆయా గ్రామాలలో గల సమితి సభ్యులమగాని, పంచాయతీ సభ్యులమగాని, రైతులనుగాని కలుసుకొని సమస్యలను గురించి చర్చించడం లేదనీ, గ్రామాలకు రాకుండానే వచ్చినట్టు తమ డైరీలలో వ్రాసుకొంటున్నారనీ, విస్తరణాధికారులు తమతమ శాఖలలో కృషిని చూడడమే లేదని శ్రీ వాండ్రపు సుబ్బారావు తమ ప్రసంగంలో విమర్శించారు.

దానిపై సమితి అధ్యక్షుడు ప్రసంగిస్తూ సమితి విస్తరణాధికారులు సమితి గ్రామాలలోని సభ్యులను, రైతులను కలుసుకొని, సమస్యలను గురించి వారితో చర్చించి, ఆయా గ్రామాలలో జరిపిన చర్చల వివరాలను, పైమను కూడా డైరీలో పేర్కొనాలని అధికారులను హెచ్చరించారు.

తద్వారా పంచదార ఫ్యాక్టరీ స్థాపన ఆవశ్యకతను వివరిస్తూ ఒక తీర్మానం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో సహకార, ప్రయోజన రంగాలలో ఎనిమిది పంచదార మిల్లులను స్థాపించడానికి కేంద్రాన్ని అనుమతి కోరుతూ ప్రతిపాదనలు పంపిన విషయాన్ని ఉటంకిస్తూ, తూర్పు గోదావరి జిల్లాలో సెంట్రల్ డెల్టా విరిగిగా చెరుకు పండే ప్రదేశం కావడంవల్ల, సహకార రంగంలో వివిధ పద్ధతులతో ఉద్యమం కొనసాగిస్తున్నందున సహకార పద్ధతిపై డెల్టాకు కేంద్ర స్థానమైన డెల్టా గన్నవరం గ్రామాన్ని ఎన్నిక చేసి అక్కడ ఒక పంచదార ఫ్యాక్టరీని నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

శ్రీ అళ్వార్ స్మారక భవనములు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఆగస్టు 19— శ్రీ టి. వి. అళ్వార్ మృతిచెందిన అనంతరం ఆయన తన 20 వేల అస్తిని ఒక ట్రస్టు బోర్డుకు అప్పగించారు.

ఆ ట్రస్టు బోర్డులో శ్రీయుతులు పట్టాభి సీతారామయ్య, భాస్కర్ల గోపాలకృష్ణమూర్తి, రాదేపల్లి శ్రీరాములు, మూల్పూరి రంగయ్య, కొత్త సూర్యనారాయణ సభ్యులుగా వుండేవారు.

ఆ ట్రస్టు నిధులను పెంచి పెద్ద మొత్తం చేసి దానిలో నుంచి బందరులో నున్న ప్రభుత్వ అనువత్రిలో 20 వేల రూపాయలతో శ్రీ టి. వి. అళ్వార్ స్మారక భవనం నిర్మించారు. మరొక పదివేలు ప్రసూతి కేంద్రానికి సంబంధించిన పరికరాల నిమిత్తం వినియోగించారు.

ఒంగోలులోని వి. ఎస్. ఆర్. కళాశాలకు లేబరేటరీ హాలును అళ్వార్ స్మారకంగా పదివేలతో నిర్మించారు.

శ్రీ టి. వి. అళ్వార్ ట్రస్టు బోర్డు సభ్యులు శ్రీ భాస్కర్ల గోపాలకృష్ణమూర్తి బందరు ప్రభుత్వ అనువత్రిలో నిర్మించిన భవనమును పరిశీలించారు.

ప్రతిహిత కార్యక్రమాలకు, మరికొన్ని కార్యక్రమాలకు శ్రీ అళ్వార్ స్మారక చిహ్నం కట్టడాలు బందరులో నెలకొల్పనున్నట్టు తెలుస్తున్నది.

(6 వ కాలం తరువాయి)

నరసింహం స్తుతికి పంతావం వెలిబుచ్చుతూ తీర్మానించారు.

కమ్యూనిటీ లిటాన్స్ ఆఫీసులో శ్రీ ఎస్. కృష్ణమూర్తి (సి. టి. ఓ.), డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో శ్రీ ఎం. ఎ. బాసి, జనరల్ అనువత్రిలో లెఫ్టినెంట్ కర్నల్ వి. నారాయణరావు జండా ప్రతిష్ఠాపన చేశారు.

భద్రాచలం

ఇక్కడ కలెక్టరేట్ వద్ద డిప్యూటీ కలెక్టర్ శ్రీ టి. వెంకట రెడ్డి, ఎస్. ఆర్. ఎస్ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు వద్ద శ్రీ టి. సత్యనారాయణ, తహశీల్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీ కె. సత్యనారాయణ, పోస్టాఫీసువద్ద శ్రీ ఎం. ఆర్. రాజు, సమితి కార్యాలయంవద్ద శ్రీ వి. రంగాచారి (వి. డి. వో.) కాయి కళాసమితివద్ద శ్రీ టి. వి. జి. ఆర్. కృష్ణమూర్తి, పనపటిలో శ్రీ టి. వి. శేషయ్య, కాంగ్రెస్ ఆఫీస్, హైస్కూల్ వద్ద శ్రీమతి వాణీరమణారావు అనువత్రివద్ద డాక్టర్ రాధాకృష్ణమూర్తి జండా ప్రతిష్ఠాపన కావించారు.

జమీందారీ ప్రాంతంలో భూములు రీసర్వే

గుంటూరుజిల్లా కిసాన్ సమ్మేళనం కార్యవర్గం విజ్ఞప్తి

గుంటూరు, ఆగస్టు 19 — గుంటూరు జిల్లా కిసాన్ సమ్మేళన్ కార్యవర్గ సమావేశం ఇటీవల శ్రీ నాగినేని వెంకయ్యగారి అధ్యక్షతన జరిగినది.

భారత రాజ్యాంగం చట్టం ప్రకారం, రైతులకు ప్రస్తుతమున్న భూమి మీద హక్కును ప్రజోపయోగకరమని ప్రభుత్వం తీసుకొన్నపుడు పరిహారం యిచ్చే హక్కును తొలగించే రాజ్యాంగం 17 వ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ సమావేశంలో తీర్మానించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు భూములపై దిన దినం అత్యధికంగా పన్నులు వేసి ప్రజలకు తీవ్రాందోళన కలిగిస్తున్నారనీ, దీనికి తోడు ధనలేమి వల్ల పెట్టుబడి శక్తి లేక ఉత్పత్తి శక్తి క్షీణిస్తున్నదనీ, ప్రజల జీవన ప్రమాణం పడిపోవుతున్నదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ అదనపు పన్నులను వదలుకొనవలసినదిగా సమావేశంలో కోరారు.

భూమి పన్ను స్థానే పుస్తకములు యిచ్చుట, దాఖలీ పరియైన లెక్కలు అధికారులు యిచ్చుటలేదని, రైతులు లెక్కలేని పన్నుల వసూలు విధానంతో బాధపడుతున్నారనీ, గతక స్థానే పుస్తకములు యిస్తూ రైతులకు పరియైన లెక్కలు వేయించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ వేరొక తీర్మానంచేశారు.

జమీందారీ ప్రాంతంలో జరిగిన సర్వేలోపములవల్ల రైతులు అనేక బాధలు పడుతున్నారనీ, ఇలాంటి లోపములు సవరించుటకు వెంటనే తిరిగి సర్వే చేయించాలనీ, కొత్త సెటిల్‌మెంటు చేయాలనీ మరొక తీర్మానంలో కోరారు.

ఎరువులు, చక్కెర, సిమెంటు, వగైరా వస్తువులమీద వెంటనే, వున్న కంట్రోళ్ళు తొలగించాలనికూడా తీర్మానించారు.

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, ఆగస్టు 19—

వెండి 1 కిలో గ్రాము	226-00
" 10 గ్రాం	2-35

ధాన్యం

కొత్తవి	27-00
అక్కుళ్ళు బియ్యం 100 కే. జిలాకర	57-5

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	215-00
పాతవి	235-00
రాజమండ్రిలో కొత్తవి	190-00
పాతవి	202-00
అమలాపురంలో కొత్తవి వెయ్యి	185-00
పండవి	210-00
పాలకొల్లులో కొత్తవి	205-00
పాతవి	220-00

కొలంబాయి మార్కెట్

ఆముదం	163-00
వేరుశనగ	219-00
ఆవనె గింజలు	87-37
[illegible]	96 25



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో సికిందరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సైనిక వందనాన్ని స్వీకరిస్తున్న దృశ్యం

రాష్ట్రంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, ఆగస్టు 19—స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఇక్కడ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. వి. రాజు గోపాల్ గౌరవాభివందనం స్వీకరించారు.

చైనా, పాకిస్తాన్‌లనుంచి ఏర్పడే ఎట్టి ప్రమాదాన్ని అయినా ఎదుర్కొనడానికి ప్రజలు సంసిద్ధంగా వుండాలని శ్రీ రాజగోపాల్ విజ్ఞప్తి చేశారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అనంత సంజీవరెడ్డి (ఎం. ఎల్. ఎ) మాట్లాడుతూ ప్రస్తుత అత్యయిక పరిస్థితిలో త్యాగం, నిర్విరామ కృషి ఎంతైనా అవసరమని, అప్రమత్తతతో వ్యవహరించి పరిసందడ్డుపాటించారు.

అంతకు ముందు కలెక్టర్ శ్రీ రాజగోపాల్ జండా ఎగురవేశారు.

వి. ఆర్. కాలేజి గ్రౌండ్స్‌లో జరిగిన ఎన్. సి. సి. విద్యాసంస్థలో పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎ.వి.జి. కృష్ణమాచార్యులు జండా ఎగురవేసి, గౌరవాభివందనం స్వీకరించారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ వి. లక్ష్మణ గుప్త మునిసిపల్ ఆఫీసులో జాతీయ పతాకం ఎగురవేసి, స్కౌట్స్ గైడ్స్ వారి గౌరవాభివందనం స్వీకరించారు.

పాలిటెక్నిక్‌లో ప్రిన్సిపాల్ శ్రీ వి. బి. గుప్తా జాతీయ పతాకం ఎగురవేశారు.

కలెక్టర్ శ్రీ ఎం. వి. రాజగోపాల్ స్వాతంత్ర్య దినోత్సవంరోజున కనువర్తిలో కనువర్తి-పొదలకూరు బస్ రూట్‌కు ప్రారంభోత్సవం చేశారు. పోస్టాఫీస్‌ల సూపరింటెండెంట్ శ్రీ బి. వెంకటరత్నం కనువర్తిలో పోస్టాఫీసుకు ప్రారంభోత్సవం చేశారు పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అనంత సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో గిండి. శ్రీ హనుమారెడ్డి, శ్రీ ఎం. రామరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీమతి రాజగోపాల్ బహుమతి ప్రదానం చేశారు. పొదలకూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ రమణా రెడ్డి వందన సమర్పణ చేశారు.

విజయవాడ

పదవ మండల కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన షడ్‌పేట శ్రీ సంజీవయ్య చౌకలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున జండా ప్రతిష్ఠాపన పదవమండల కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ గడ్డం జోనాథన్‌చే జరుపబడెను. శ్రీ ఆర్. రామసుకవిగారు స్వాతంత్ర్య దినోత్సవము గూర్చి ఉపన్యసించి, శ్రీ వి. జాన్ పిల్లలకు మిఠాయిలు పంచిరి. శ్రీ జి. ప్రకాశరావు వందన సమర్పణ చేసిరి

పదవ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన పటేరుగూడెంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో శ్రీ ఎస్. కోటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు శ్రీ పట్టయ్య పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

స్థానిక జీవితభీమా సంస్థ సిబ్బంది, దెవలప్‌మెంటు ఆఫీసర్లు వల్ ఆఫీసు కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవం వైభవంగా జరిపారు. శ్రీ కె. దశరథరామయ్య జండా ప్రతిష్ఠాపన చేశారు.

కడప

స్థానిక గవర్నమెంట్ ఆర్ట్స్‌కాలేజి ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవంరోజున ప్రిన్సిపాల్ శ్రీ డి. వి. కృష్ణయ్య జాతీయ పతాకం ఎగురవేశారు ఎన్. సి. సి కేడెట్లతో ప్రతిజ్ఞాస్వీకారం చేయించారు. ప్రిన్సిపాల్ శ్రీ డి. వి. కృష్ణయ్య మాట్లాడుతూ క్రమశిక్షణ అవసరంకనుక విద్యార్థులు నడ్రోధించారు. విద్యార్థిసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ సి సీతారామమూర్తి వందన సమర్పణ చేశారు ఎన్. సి సి యూనిట్లకు శ్రీ ఆర్. శ్రీరాములు. శ్రీ వై. సీతారామరెడ్డి శిక్షణ్యర్యం వహించారు. 850 కేడెట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నల్గొండ

ఇక్కడ పోలీస్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ శ్రీ అల్లయార్ ఖాన్ జాతీయ జెండా ప్రతిష్ఠాపన గావించారు. కలెక్టర్ పోలీసులు, ఎన్. సి. సి. గౌరవ వందనాన్ని స్వీకరించారు. శ్రీ అల్లయార్ ఖాన్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య పరిరక్షణకు ఎట్టి త్యాగమైనా చేయడానికి సంసిద్ధులు కావలసినంగా ఉద్బోధించారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జి ఎస్. రెడ్డి మునిసిపల్ చైర్మన్ శ్రీ నారాయణ కూడా ప్రసంగించారు

పేదలకు అన్నదానం జరిగింది. అటల పోటీలు నిర్వహించబడ్డాయి.

కొత్తగూడెం

ఇక్కడ స్టేడియం గ్రౌండ్‌లో సింగరేణి కాలరీస్ అడిషనల్ జనరల్ మేనేజర్ శ్రీ ఎల్. ఆర్. శర్మ స్వాతంత్ర్య దినోత్సవం రోజున మాట్లాడుతూ, నిర్మాణాత్మక కార్యక్రమానికి అంకితం కావలసినదిగా ప్రజలను ఉద్బోధించారు.

పట్టణంలో పలు ప్రాంతాలలో స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా జరుపబడింది. సాయంత్రం పంచాయితీ సమితి, విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యాన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

భీమవరం

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలుతావులలో పతాక ప్రతిష్ఠాపన జరిగింది. స్థానిక డబ్ల్యు. జి. బి. కాలేజిలో ఎన్. సి. సి విద్యార్థులు జరిగాయి. ప్రిన్సిపాల్ శ్రీ ఇ. లక్ష్మీనారాయణ గౌరవాభివందనం స్వీకరించారు. ఎన్. సి. సి. బి. ఎం. హైస్కూలులో ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి సత్యనారాయణమూర్తి జండా ప్రతిష్ఠాపన కావించారు.

వాణిజ్య మండలిలో శ్రీ బి. బంగారాజు జండా ఎగుర వేశారు. అక్కడ జరిగిన సభలో శ్రీయుతులు ఎన్. గున్నేశ్వరరావు, కల్లూబుల శివయ్య, తలపర్తి వెంకటసుబ్బారావు, బొండా శ్రీరామమూర్తి, కలిగొట్ల నరసింహమూర్తి, రామవరావు ప్రభృతులు ప్రసంగించారు.

తాలుకా ఆఫీసులోను ఆగస్టునా అనువత్రిలోను శాసనసభ్యుడు శ్రీ ఎన్. వెంకట్రామయ్య జండా ప్రతిష్ఠాపన కావించారు.

నరసరావుపేట పశనాలయంలో శ్రీ జగన్నాథస్వామి జండా ఎగురవేశారు.

విశాఖపట్నం

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఇక్కడ పోలీస్ గ్రౌండ్స్‌లో సంయుక్త విన్యాసం జరిగింది. గవర్నర్ శ్రీ ఎస్ ఎం శ్రీ నగేష్ గౌరవాభి వందనం స్వీకరించారు

గవర్నర్ శ్రీ నగేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, మన లక్ష్య సాధనకు తిరిగి అంకితం కావాలని చెప్పారు. శ్రీయుతులు ఎ ఎస్. పి. నరసింగరావు, కె. రామకృష్ణారావు శంకరశాస్త్రి, శ్రీమతి ఎస్. రాఘవాల్, శ్రీమతి కమల భయంకర్‌లకు గవర్నర్ రెడ్ క్రాస్ మెరిట్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

తరువాత శ్రీనగేష్ జిల్లా క్రికెట్ అసోసియేషన్‌కు ప్రారంభోత్సవం చేసి ఫెస్టివల్ మ్యాచ్‌లో పాల్గొన్నారు.

శ్రీకాకుళం

స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఇక్కడ బ్యారక్స్ గ్రౌండ్స్‌లో జిల్లాకలెక్టర్ ఎన్ కె మురళీధరరావు జాతీయ పతాకం ఎగురవేశారు పదివేలమంది ప్రజల సమక్షంలో పోలీసులు గౌరవ విన్యాసాలు జరిపారు. కలెక్టర్ శ్రీ మురళీధరరావు మాట్లాడుతూ, గత 15 ఏండ్లలోను సాధించిన ప్రగతిని సమీక్షించారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జానిరెడ్డి కృష్ణమూర్తి నాయుడుకూడా ప్రసంగించారు.

కాకినాడ

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో పి ఆర్. ప్రభుత్వ కళాశాల గ్రౌండ్సులో జరిగిన ప్రత్యేకోత్సవంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ డాక్టర్ రాం కె. వేపా జాతీయ పతాకం ఎగుర వేశారు. డాక్టర్ వేపా మాట్లాడుతూ, అత్యయిక పరిస్థితి అంతం కాలేదనీ, ఉదాసీనత వహించ వలదని ప్రజలను ఉద్బోధించారు. దేశ గౌరవాన్ని కాపాడ దానికి ఎట్టిత్యాగం చేయడానికైనా సిద్ధంగా వుండాలని ఉద్ఘాటించారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి మాట్లాడుతూ సమైక్యంగా వుండవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మునిసిపల్ చైర్మన్ శ్రీ మంకర అప్పారావు శాసన సభ్యుడు శ్రీ దంటు భాస్కరరావు కూడా ప్రసంగించారు.

ఇటీవల సివిలియన్ రైఫిల్ కేంద్రంలో శిక్షణపొందిన బాలికలపాలిటెక్నిక్‌కు చెందిన విద్యార్థినులకు డాక్టర్ వేపా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

సినిమాహాల్స్‌వారు విద్యార్థులకు ఉచిత ప్రదర్శనాలిచ్చారు. పేదలకు అన్నదానం జరిగింది. జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి అభివృద్ధి కార్యక్రమాలను వివరించే వార్తాచిత్రాలు ప్రదర్శించారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో స్థానిక రోటరీక్లబ్‌వారు పండు ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ సబార్డినేట్ జడ్జి శ్రీ వి. రామచంద్రరాజు ప్రధాన అతిథిగా హాజరయ్యారు క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ కె. రామచంద్రరావు ఆహూతులకు స్వాగతం చెప్పారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై శ్రీ వి. రామచంద్రరాజు ప్రసంగించారు. శ్రీ ఎ. ఎల్. నరసింహమూర్తి వందనసమర్పణ చేశారు.

స్వాతంత్ర్యంనోత్సవ సందర్భంలో కలెక్టర్ డాక్టర్ రాం కె వేపా కలెక్టర్ కార్యాలయంలో విందు చేశారు. పలువురు అధికారులు, ఆనధికారులు హాజరయ్యారు.

ఫిషరీస్ ట్రైనింగ్ సెంటర్‌లో శ్రీ ఎం. ఎస్. నాయకరి పతాక ప్రతిష్ఠాపన గావించారు ప్రిన్సిపాల్ శ్రీ పి నాగభూషణరావు ప్రసంగించారు.

పి. ఆర్. ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. శ్రీరామం జండా ప్రతిష్ఠాపన చేశారు.

పాడి కమిషన్ విజ్ఞాన మండలివారు సూర్య కళా మందిరంలో "విక్రాంతి" నాటకం ప్రదర్శించారు. శ్రీ రావు గోపాలరావు దర్శకత్వం వహించారు.

టౌన్ హాల్‌లో కాంగ్రెస్ వృద్ధ నాయకుడు శ్రీ చావలి రామసోమయాజులు, జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్త శ్రీ శేషయ్య పతాక ప్రతిష్ఠాపన కావించారు. తదుపరి జరిగిన పట్టణ కాంగ్రెస్ సమావేశంలో కాంగ్రెస్ కార్యకర్త శ్రీ సోం

[మిగతా 1 వ కాలంలో]

శిక్షణ పొందు ఉపాధ్యాయులకు వేతనాల చెల్లింపు

విద్యాశాఖ మంత్రికి మెమొరాండం సమర్పణ

హైదరాబాద్, ఆగస్టు 19—వరంగల్, నిజామాబాద్ ప్రభుత్వ ట్రైనింగ్ కళాశాలలో బి. ఇ. డి శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు పూర్తి వేతనం చెల్లించాలని అభ్యర్థిస్తూ, శాసనసభ్యులు శ్రీ పత్యులు శ్రీ పి నరసింగరావు విద్యాశాఖామంత్రి శ్రీ పి వి జి రాజుకు ఒక మెమొరాండం సమర్పించారు.

ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలిస్తామని విద్యామంత్రి హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

లోగడ శిక్షణపొందిన ఉపాధ్యాయులకు పూర్తివేతనం చెల్లించేవారని ఆ మెమొరాండంలో పేర్కొన్నారు అయితే 1959 నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ గడువు బాధ్యతను ప్రభుత్వం స్వీకరించిందని కూడా వివరించారు.

రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం కూడా ఇదేవిధంగా విద్యాశాఖ డైరెక్టర్‌కు, విద్యాశాఖ కార్యదర్శిని అభ్యర్థించింది.

చేతి వస్తువుల ఉత్పత్తి పెంపుదల

మరింతగా కేటాయింపులు అవసరమని బోర్డు అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 19— నాలుగవ ప్రణాళిక కాలంలో దేశంలో చేతివస్తువుల విక్రయాన్ని రెండింతలు పెంచాలని, విదేశీ ఎగుమతులను నూటికి 50 వంతులు హెచ్చించాలని లక్ష్యంగా నిర్ణయిస్తూ, అఖిలభారత చేతివస్తువుల బోర్డు తీర్మానించింది.

రెండురోజులపాటు జరిగిన బోర్డు సమావేశం నిన్న ముగిసింది. చేతివస్తువుల ఉత్పత్తిని సక్రమమయిన ప్రాతిపదికపై నిర్వహించడానికి పెద్ద మొత్తం పెట్టుబడి అవసరమని బోర్డు సూచించింది.

తృతీయ ప్రణాళికలో మిగిలి వున్న దశకు మరింతగా కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రణాళికా సంఘాన్ని అభ్యర్థించారు. విదేశాలకు చేతి వస్తువుల ఎగుమతి చేయడం ద్వారా 21 53 కోట్ల రూపాయలు సమకూర్చినట్టు బోర్డు వెల్లడించింది. ఎగుమతులను మరింతగా హెచ్చించే అవకాశం వున్నదని కూడా పేర్కొన్నారు.

గణపేశ్వరం దేవాలయాలపై రిట్ దరఖాస్తులు

హైకోర్టులో ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 19— ప్రభుత్వంలో ఉన్నత పదవులలో వున్నవారు టిబ్యునల్స్ ముందు విచారణలోవున్న పిటిషన్స్ విషయంలో జోక్యం కలుగజేసుకొనకుండా, ఆ ట్రిబ్యునల్స్ ఎలాంటి అంతరాయం లేకుండా వ్యవహరించే విధంగా చూడడానికి అవసర మున్నదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణ నాయర్ రెండు రిట్ పిటిషన్లపై తీర్పునిస్తూ పేర్కొన్నారు.

ఈ రెండు రిట్ పిటిషన్లను పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకట స్వామి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దాఖలు చేశారు.

శ్రీ మండలి వెంకటస్వామి కృష్ణాజిల్లా గణపేశ్వరంగ్రామంలోని గణపేశ్వరస్వామి, సంగమేశ్వరస్వామి దేవాలయాలకు వంశపారంపర్య ట్రస్టీ అని, ఈ దేవాలయాల మేనేజ్‌మెంటుకు హిందూ దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఒక పథకాన్ని రూపొందించే విషయంలో కొన్ని కార్యలను ప్రారంభించి, అర్జీదారునకు 1960 డిసెంబర్ 14 వ తేదీన నోటీసు జారీ చేశారని, తుదకు 1962 జూన్ రెండవ తేదీన ముసాయిదా పథకాన్ని ఆమోదించారని రిట్ పిటిషన్‌లో పేర్కొన్నారు.

మేనేజ్‌మెంటు నిర్వహణకు కొత్తగా పథకాన్ని రూపొందించడంపై అర్జీదారు హిందూ దేవాదాయ శాఖ కమిషనర్‌కు రెండు అప్పీల్సు పంపారని, అని వారిముందు విచారణలో వున్నాయని, అయితే కమిషనర్ స్వకీయ చిత్తప్రకారం, ప్రభుత్వ అభిప్రాయానుగుణంగా లేదా ఒకానొక మంత్రిగారి అభిప్రాయాన్ని గుణంగాను వ్యవహరించే అవకాశం వున్నదనే కారణంగాను, ఆ అప్పీలును రద్దుచేయాలని కోరుతూ అర్జీదారు హైకోర్టును వెళ్ళారు.

ఒక మంత్రి టెలిఫోన్‌లో ఆ అధికారితో మాట్లాడారన్న విషయం ప్రస్తావించి అర్జీదారుకు ఇంకా ఏవైనా అనుమానాలు వున్నవనుకుంటే, ప్రభుత్వం దేవాదాయశాఖ కమిషనర్ ఒక ఆదేశం పంపుతూ స్వేచ్ఛగా, ఆ కేసు మంచిచెడ్డల సమసరించి నిష్పక్షపాతంగా నిర్ణయించవలసినదిగా సూచించాలని తీర్పునిస్తూ పిటిషన్లను త్రోసివుచ్చారు.

హైదరాబాద్‌లో క్షేత్రయ్య వర్ధంతి

సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన

హైదరాబాద్, ఆగస్టు 19—ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమి ఆధ్వర్యాన ఇక్కడ రవీంద్రభారతిలో రెండు రోజులపాటు జరిగిన క్షేత్రయ్య త్రిశత వర్ధంతి ఉత్సవాలు మొన్నరాత్రి ముగిశాయి.

క్షేత్రయ్య పదాలను అధ్యయనం చేసిన పెద్దలందరు వెలిబుచ్చిన అభిప్రాయాలను గ్రంథరూపంలో క్రోడీకరించడం సముచితంగా వుండగలదని అకాడమి కార్యదర్శి శ్రీ వనపల సూర్యనారాయణరావు సూచించారు.

ఈ రెండు రోజుల ఉత్సవాలకు శ్రీ వనపల సూర్యనారాయణరావు అధ్యక్షత వహించారు. క్షేత్రయ్య పదాలలోని విశిష్టతను కొనియాడుతూ ఆసువు బహుముఖ ప్రజ్ఞను శ్రీ సూర్యనారాయణరావు వివరించారు.

శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ క్షేత్రయ్య పదరచనలలోని వైశిష్ట్యాన్ని విపులీకరించారు. సంగీత, శృంగార రసాలకు క్షేత్రయ్య పదాలు నిలయాలని ఆయన అన్నారు.

శ్రీ నటరాజ రామకృష్ణ క్షేత్రయ్య పదాలలోని నాట్య పోకడలను అభినయం చేసి చూపుతూ వివరించారు.

శ్రీ మూరి నర్సరావు కవకదుర్గ క్షేత్రయ్య పదాభినయం ప్రదర్శన ఏర్పాటు చేశారు.

విజయవాడలో క్షేత్రయ్య త్రిశత వార్షిక వర్ధంతి సభ

విజయవాడ, ఆగస్టు 19—జగదీష్ గురుకుల విద్యాలయంవారు శ్రీ చిలకలపూడి వెంకటేశ్వరశర్మగారి అధ్యక్షతన క్షేత్రజ్ఞుని త్రిశతవార్షికవర్ధంత్యుత్సవం జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎ జి కృష్ణమూర్తి అతిథులకు స్వాగతం చెప్పారు.

అష్టవిధ నాయికా లక్షణములు తెలుసుకొని నవరసములు పదపాళ్ళలో జొప్పించి ఆంగిక, సాత్విక, వాచికాభినయములను ఏకకాలమున నటించినపుడే క్షేత్రయ పదాలు రక్తి కట్టగలవని సభాధ్యక్షులు అన్నారు. చి॥ రామశర్మ, కుమారి లక్ష్మి ఒక పద మభినయించి చూపారు.

శ్రీ తలపర్తి సుబ్బారావు

రామచంద్రపురం, ఆగస్టు 19—రామచంద్రపురం వాస్తవ్యులు శ్రీ తలపర్తి సుబ్బారావు ఇటీవల గుండె నొప్పివల్ల స్వర్గారోహణం పరమపదించారు. వారి వయసు 82 సంవత్సరాలు. వీరికి ఇద్దరు కుమార్తెలు. అమెరికాలో కుమారులున్నారు. వీరు ప్రసిద్ధ కవి, చిత్రకారుడు, స్వర్గీయ అడివి బాపిరాజుగారి మామగారు.

ఆకాశవాణి

బుధవారం, ఆగస్టు 21

(శక 1885 క్రోధి 30)

విజయవాడ

357-1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 సుగంధా రామన్; శకుంతలా రామన్ 8-00 ఆంగ్లమున వార్తలు, మ॥ 11-30 రాష్ట్రగీతం, 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 భారతదేశం: చైనా భూతం, 12-20 గానమధ, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 మహిళా సమాజం, 1-30 ఫిల్మ్ సంగీతం, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 6-00 స్థానిక ప్రసంగాలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 బొమ్మరిల్లు పాటలు: మోతే, చేపకుమారి పాడిన బాలగేయాలు, 7-45 రజదుందుభి: సంగీత రూపకం, 8-00 నాటిక (మద్రాస్ నుంచి రిలే), 8-30 జాతి సంసిద్ధత, 8-40 వాద్యబృందం, 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 భారత దేశం: చైనా భూతం, 9-25 మణిమాల, 9-30 మద్రాస్ ఎ వలె, 9-45 లలిత సంగీతం: బసవరాజు

జాతీయ భాషగా హిందీ అక్కర

హైదరాబాద్‌లో శ్రీ సి. డి. దేశముఖ్ వివరణ

హైదరాబాద్, ఆగస్టు 19—ఇండియాలో జాతీయ భాష భావించడానికి హిందీ మాత్రమే తగియున్నదని ఢిల్లీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ సి. డి. దేశముఖ్ వక్కాణించారు. ఏతి స్వతంత్ర దేశంలోను వివిధ ప్రాంతాలలో వార్తా సౌకర్యాలతో ఒక జాతీయ భాష తప్పనిసరి అవసరం పేర్కొన్నారు.

దేశముఖ్ నేడు ఇక్కడ విద్యానగర్‌లోని ఆంధ్ర మహిళా సభ హిందీ తరగతులకు ప్రారంభోత్సవం చేస్తూ పై విధంగా అన్నారు.

హైదరాబాద్ నగర హిందీ ప్రచార సభ అధ్యక్షుడు శ్రీ గోవిందదాస్ మెహతా అతిథులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ ఎస్. [illegible] జిల్లా గవర్నరు సభ కార్యక్రమాలను వివరించారు.

హైదరాబాద్‌లో రాగితీగల దొంగతనాలు

పోలీసులచే వెయ్యిరూపాయల విలువగలది పట్టివేత

హైదరాబాద్, ఆగస్టు 19 — నగరపోలీసు కమిషనర్ శ్రీ ఆర్. వి. మధ్యాహ్నరావు నగర్నేతరాంతర నగరంలో వివిధ ప్రాంతాలలో దొంగిలించిన వెయ్యి రూపాయల విలువగల రాగితీగను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంలో పోలీసులు అన్వారాలి అనే వ్యక్తిని అరెస్టుచేశారు. నగరంలో రాగితీగల దొంగిలింపుకు సంబంధించిన అనేక కేసులలోఇతనికి పాత్ర వున్నది.

అనేక నెలలుగా నగరంలో రాగితీగలు దొంగిలింపడం జరుగుతున్నది దానివల్ల ప్రభుత్వానికి ఎంతో నష్టంవస్తున్నది. రాగితీగల దొంగతనం నేరాలను పట్టివేయడానికి నగర పోలీసులు ప్రత్యేకంగా శ్రీలక్ష్మీరెడ్డి అనే ఇన్‌స్పెక్టర్‌ని నియమించారు.

ఇంకా ఎంతో పరిమాణంలో రాగి తీగ ఇలా దొంగిలించి వుండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీసు

నీలు వేయబడిన టెండర్లు రిజిస్టరు అయిన కంట్రాక్టర్లుగాని లేక పెద్ద కంపెనీలు గల సరఫరాదారులు వనుల కొరకు తీసుకొనబడును.

వ. నెం.	పని పేరు	కంట్రాక్టు సొమ్ము	కంట్రాక్టు వద్దతి	ధరావతు డబ్బు	టెండర్ పూర్తి పారమాల చేయు తేదీ	పూర్తి కాలము
1.	వరంగల్ జిల్లా : వరిగొండా-తొర్రూరు రోడ్డు పై 455.77 లో పాలేరు వాగుపై వంతెన నిర్మాణము చేయుట	6,13,000/-	రూ. లంప్‌సమ్	రూ. 15,325/-	రూ. 40-80	రూ. వ. పై. one year

1. టెండర్లు తి॥ 30-8-63 మధ్యాహ్నము గం॥ 3-00 (I.S.T.) తీసుకొనబడి అదే దినము గం॥ 3-30 (I.S.T.) తెరువబడును.

2. టెండర్ల దస్తావేజు పారము వగైరాలు తి॥ 26-8-63 నుండి 29-8-63 వరకు ఆఫీసు పనిచేయు కాలములో (సెలవు దినములు మినహా) పొందవచ్చును. ఇట్టి డబ్బు బ్యాంక్ లేక ట్రెజరీ చలానద్వారా చెల్లింపవలెను. ఎట్టి పరిస్థితులలోనైన పారము యివ్వబడదు.

3. ఇన్‌కమ్ టాక్సు, సేలు టాక్సు సర్టిఫికెట్లు పొందిన కంట్రాక్టర్లు మరియు కంపెనీలే టెండరు దాఖలు చేయవచ్చును.

4. యం. డి. యస్. యస్. మరియు ఇండియన్ స్టాండర్డు కోడ్ ఆఫ్ ప్రాక్టీసు ననుసరించి పని పూర్తి చేయవలయును.

5. టెండర్ దాఖలు చేయు ఫార్మలు తమకు పూర్తి చేసిన పనుల లిస్టు దాఖలు చేయవలయును.

ఇ. జి. కె. మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజినీర్,
పి. డబ్ల్యు. డి., వరంగల్ సర్కిల్, హనుమకొండ

ఉస్మానియాలో జర్నలిజం అసోసియేషన్

శ్రీ ఎం. కృష్ణమూర్తిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 19 — ఉస్మానియా విశ్వ విద్యాలయంలో జర్నలిజం అసోసియేషన్‌కు మొన్న శ్రీ ఎం. కృష్ణమూర్తి (అసిస్టెంట్ ఎడిటర్ "హిందూ") ప్రారంభోత్సవం చేశారు.

జర్నలిజం శాఖ అధిపతి శ్రీ ఎస్. ఎ. గోవిందరాజన్ స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంలో శ్రీ కృష్ణమూర్తి ప్రసంగిస్తూ, పత్రికల స్వేచ్ఛను పరిరక్షించాలని, జాతి ఆత్మగౌరవం వ్యక్తిగత స్వాతంత్ర్యం వల్ల ఇనుమడిస్తుందని అన్నారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కె. ఆర్. పట్టాభిరామ్ అధ్యక్షత వహించారు. శ్రీ సైయ్యద్ ఖసీరుద్దీన్ వందన సమర్పణ చేశారు.



స్వాతంత్ర్య దినోత్సవం నాడు భారత రాజధానిలోని ఎర్రకోట వెలుపల గౌరవ వందనాన్ని సమర్పించిన త్రివిధ బలాలను ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పరిశీలిస్తున్నప్పటి చిత్రం

కర్నూలు సమీపంలో కృష్ణపై వంతెన

28 న ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 19—హైదరాబాద్-బెంగుళూరు మధ్య సరాసరి రాకపోకలకు ఉపయుక్తమైన జాతీయ రహదారిపై 38.5 లక్షల రూపాయల వ్యయంతో కర్నూలు సమీపంలో కృష్ణానదిపై నిర్మించిన రంగపూర్ వంతెనకు ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ నెల 28 వ తేదీ సాయంత్రం ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ వంతెన నిర్మాణం మూలంగా శ్రీశైలం నుంచి కన్యాకుమారికు గల జాతీయ రహదారిపైవున్న ప్రధానమైన అడ్డంకి తొలగిపోయింది

ఈ వంతెన 3 086 అడుగుల పొడవు వుంటుంది. ఈ వంతెనలో 57 అడుగుల వెడల్పుగల 49 దిమ్మలు, 44 అడుగుల వెడల్పుగల రెండుదిమ్మలు, 40 అడుగుల వెడల్పుగల మూడుదిమ్మలు, 32 అడుగుల తొమ్మిది అంగుళాల వెడల్పుగల రెండు దిమ్మలు వున్నాయి.

వంతెన నిర్మాణం పనిని నాలుగు సంవత్సరాల క్రితం చేపట్టారు. నిర్మాణం గత నెలలో ముగిసింది.

ఆదేరోజు ఉదయం కర్నూలులో హంద్రీ నదిపై నిర్మించిన వంతెనకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తారు. ఈ వంతెన పొడవు 576 అడుగులు. దీనిలో 64 అడుగుల వెడల్పుగల తొమ్మిది దిమ్మలువున్నవి. ఏడు లక్షల రూపాయల వ్యయంతో రెండు సంవత్సరాలలో వంతెన నిర్మాణం పూర్తి అయింది.

ధాకాలోని ఒక మార్కెట్‌లో ఆగస్టు 18 వ తేదీ రాత్రి పోలీసులకు, అల్లరి మూకకు జరిగిన సంఘర్షణ సందర్భంలో 54 మందిని అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది.

తణుకు సమీపంలో కొట్లాట

స్త్రీలు, పిల్లలతోసహా 29 మందికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తణుకు, ఆగస్టు 19—ఇక్కడకు సమీపంలోగల వేల్పూరుగ్రామ హరిజనవాడలో 15 వ తేదీ తెల్లవారుజామున పని లోనికి వెళ్ళుతున్న కూలీలను, స్వాతంత్ర్యదిన మహోత్సవంలో పాల్గొనడానికి తణుకు వస్తున్న కొంతమందిని పొంచివుండి కొందరు తీవ్రంగా కొట్టినట్టు తెలుస్తున్నది

దెబ్బలు తిన్నవారు స్పృహలేని స్థితిలో పడివుండగా వారి యిళ్ళకు కూడ వెళ్ళి అక్కడ ఆడవారిని కూడా హింసించినట్టు తెలుస్తున్నది.

గాయపడిన వారిని స్థానిక జనరల్ ఆసుపత్రిలో చేర్చారు. గాయపడినవారిలో 13 మంది పురుషులు, 14 మంది స్త్రీలు, ఇద్దరు పిల్లలు వున్నారు.

గాయపడిన పురుషులలో ఒకరి పరిస్థితి తీవ్రంగా వున్నదని, మిగిలినవారిలో కొంత మందిని ఏలూరు జనరల్ ఆసుపత్రికి పంపవలసి వున్నదని మెడికల్ ఆఫీసర్ వివరించారు.

స్త్రీలలో ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగా వున్నదట. వారిలో ఒకామె చెయ్యి విరిగిందట. మరొకరికి తల పగిలిందట.

పాత కక్షలను పురస్కరించుకొని ఈ దారుణ సంఘటన జరిగినట్టు తెలుస్తున్నది.

[1 వ పేజీ తరువాయి]

సవిపాదనల ప్రాథమికతగా ఉభయదేశాల మధ్య ప్రత్యక్ష చర్చలు జరగాలని చైనా ప్రభుత్వం పట్టుపట్టి చూపుతున్నదని, సమస్యకి ఆ రెండు షరతులను ఆమోదించడమంటే కొలంబో ప్రతిపాదనలను తిరస్కరించడమేనని తెలిపారు.

చైనా ఎట్టిపైకిరిని ప్రదర్శించి నప్పటికీ దానితో రాయబారాలు లేదా చర్చలు ప్రారంభించాలని కొలంబో రాజ్యాలు ప్రభుత్వానికి సలహా విచ్చినవనడం నిజం కాదని ఆమె అన్నారు.

లడఖ్‌లోని సైనిక మండలంలో తన పౌర కేంద్రాలను చైనా పటిష్ఠం చేసినట్టనడం విస్పష్టమని, అది కొలంబో ప్రతిపాదనలకు విరుద్ధమైన చర్యఅని శ్రీ కామత్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రధాని నెహ్రూ చెప్పారు.

కొలంబో ప్రతిపాదనలపై ఇండియా-చైనాలకు భిన్నమైన వ్యాఖ్యానాలను అందజేశారన్న చైనా ప్రభుత్వం ఆరోపణను సంబంధ ప్రధాని ఖండించారని శ్రీమతి లేఖా కత్రపత్రి ప్రశ్నకు సమాధానంగా ఆమోదించకుండానే చర్చలకు అంగీకరించాలని ఇండియా ప్రభుత్వంపై పెకింగ్ ఒత్తిడి చేయడానికి అనువదిస్తున్న పద్ధతులలో ఒకటిగా వున్నదా అని శ్రీ నథ్‌పాయ్ ప్రశ్నించారు.

ప్రధాని నెహ్రూ బదులుచెబుతూ, ఈ పరిస్థితిని బట్టి ఎన్నడో వచ్చిన నిర్ణయాలను వారు తినికొనవచ్చునని, గౌరవనీయుడైన సభ్యుడు తీసికొన్న నిర్ణయం ఈ రకానికి సంబంధించిన వాటిలో ఒకటని చెప్పారు.

విజయవాడ తంతి, తపాలా రిక్రియేషన్ క్లబ్

నూతన కార్యవర్గం ఎన్నిక

విజయవాడ, ఆగస్టు 19— స్థానిక షెడ్యూల్డ్ పి అండ్ టి రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవం 15 వ తేదీన హెడ్ పోస్టాఫీసు ఆవరణలో శ్రీ పి. ఎస్. పాత్రుడు అధ్యక్షతన జరిగింది.

శ్రీ ఆర్. వి. వి. ఎల్. నరసింహారావు పార్థనతో సభ ప్రారంభమయింది. కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. వి. ఎల్. ఎస్. ఆదాయాలు వార్షిక నివేదిక, జమా ఖర్చులు సమర్పించారు. 1963-64 సంవత్సరానికి ఈ దిగువ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు:

శ్రీయుతులు పి. ఎస్ పాత్రుడు (హెడ్ పోస్ట్‌మాస్టర్-అధ్యక్షుడు)టి వట్టారామయ్య (కార్యదర్శి). వై. ఎల్. ఎన్ శాస్త్రి ఎస్ పాండురంగారావు (సహాయ కార్యదర్శులు). ఎ ఎస్. వి. ఎల్. ఎస్. ఆచార్యులు (కోశాధికారి) ఎం అప్పారావు (సహాయ కార్యదర్శి) కె. ఎస్. రామమూర్తి (ఆడిటర్). సి.ఆర్. మోహన్ (లైబ్రేరియన్)

శ్రీయుతులు ఎల్. ఎస్. పింగ్, కె. వి రావు. వి. రామకృష్ణ, ఎం. ఎస్. రెడ్డి వై. సిద్ధయ్య. పి. లాక్ష్మరరావు గారలు కార్యవర్గ సభ్యులు.

సిమెంటునగర్ శివారులో రైలు - బస్సు డీ

ఒక ప్రయాణీకునికి ప్రమాదకరమైన గాయాలు

హైదరాబాద్, ఆగస్టు 19—ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థకు చెందిన ఒక బస్సు మొన్న శనివారం ఉదయం సిమెంటునగర్ శివారులో రైల్వేగేట్‌వద్ద రైలు తో ఢీకొన్నది. ఆ బస్సులో 17 మంది ప్రయాణికులు వున్నారు. రైల్వేగేటువద్ద కాపలా లేదు.

బస్సు డ్రైవర్‌తో సహా 17 మంది ప్రయాణీకులు గాయపడారు. అనుమతిలేని చేర్చిన ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా వుంది. అయిదుగురు ప్రయాణీకులకు స్వల్ప గాయాలు తగిలినవి, మిగిలిన వారి పరిస్థితిని గురించి ఆందోళన పడనవసరం లేదని తెలుస్తున్నది.

ఈ ప్రమాదం సంభవించిన ప్రదేశంలో రైలు మార్గం రెండు కొండల మధ్యగా పోతుంది. అక్కడ రోడ్డుకూడా వంపుతిరుగుతుంది. రైలు గుంతల్లో మంచి సంధ్యాలా వెళుతున్నది.

వ్యాయామ శిక్షణ కార్యక్రమం

దేశ అవసరాల దృష్ట్యా వుండాలని కేంద్ర విద్యామంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19— వ్యాయామ శిక్షణ విద్యా కార్యక్రమాన్ని విస్తరించవలసిన అవశ్యకత వున్నదని కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ కె. ఎల్ శ్రీమాలి నేడు అన్నారు.

వ్యాయామ విద్య కేంద్ర బోర్డు సమావేశానికి ఆయన ప్రారంభోత్సవం చేస్తూ ఈ విస్తరణ పథకంకింద "మాతృభూమి కోసం సర్వస్వాన్ని త్యాగం చేయడానికి సంసిద్ధులైన యువ బాలలకు" శిక్షణ ఇవ్వాలని సూచించారు.

దేశ భావి అవసరాలకు అనుగుణంగా వ్యాయామ శిక్షణ గరపాలని ఆయన పేర్కొన్నారు. అత్యయిక పరిస్థితి రావచ్చు లేక పోవచ్చు. అయితే ఎలాంటి అత్యయిక పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సంసిద్ధులైన క్రమశిక్షణగల యువకులను తయారు చేయాలని ఆయన అన్నారు.

జనపనారమిల్లు కార్మికుల వేతన సంఘం

సిఫారసులకు తుదిరూపమిస్తున్నదని లోకసభలో ఉపమంత్రిప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19— జనపనార మిల్లు కార్మికుల వేతన సంఘం తన సిఫారసులకు "తుదిరూపం" యిస్తున్నదని, ఇదివరలోనే పూర్తి అగుదలని కేంద్ర కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. కె. మాలవీయా నేడు లోకసభలో శ్రీ ఎన్. ఎం. బెర్జీ అడిగిన ప్రశ్నకు బదులు చెబుతూ తెలిపారు.

గుంటూరు జిల్లా స్వర్ణకారుల సభ

మంగళగిరి ఆగస్టు 19—గుంటూరు జిల్లా జాతీయ స్వర్ణకారుల మహాసభ విశ్వబ్రాహ్మణ సత్రంలో శ్రీ వి యం. బ్రహ్మాచార్యుల అధ్యక్షతన ఇటీవల జరిగింది. శ్రీ కాశంగి వెంకటరత్నం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

గ్రామ, పిర్యాణ, తాలూకా సంఘాలను ఏర్పాటుజేయుటకు, స్వర్ణకారుల పరిస్థితి, సంఖ్య, యితర వివరములు సేకరించి సంఘాల స్థాపనకు అగ్రగణ్యుడు శ్రీ తెనాలి కంద్రయాచార్యులను ఏర్పాటుచేస్తూ తీర్మానించారు.

పాదయాత్రగా హైదరాబాద్ వెళ్ళి ప్రభుత్వానికి తమ యిబ్బందులు నివేదించి తగు సహాయం పొందుటకు 22 వ తేదీన బయలు దేరుటకు తీర్మానించారు

కామరాజ్ పథకం

పార్టీ సమష్టి నాయకత్వం చేపట్టడానికి దోహదకరమని శ్రీ సంజీవరెడ్డి వివరణ

కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో దీనికి సమగ్ర రూపం యివ్వనున్నట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 19—కాంగ్రెసును పటిష్ఠం చేయడానికి ఉద్దేశించిన కామరాజ్ పథకం కాంగ్రెస్‌కు, దేశానికి సమష్టి నాయకత్వం రూపొందడానికి దోహదకరమగలదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు పేర్కొన్నారు.

నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, మహాత్మాగాంధీ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూలాంటి మహానాయకులు ఏ వెయ్యివంతెనల కొరకు ఎదురుచూడకుండా అన్నారు. ప్రస్తుతం అందరి ఆదరాభిమానాలను చూరగొన్న మహానాయకులు శ్రీ నెహ్రూ ఒక్కరేనని ఆయన అన్నారు.

భావి నాయకులు ఈవిధంగా సర్వత్రా ఆదరాభిమానాలు అందుకోలేరని, వారి పనితీరుబట్టి దేశంగా కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైపుండునని ఆయన అన్నారు. కాగా ఈ పరిస్థితిలో సమష్టి నాయకత్వాన్ని రూపొందించి, అభివృద్ధిపరచవలసిన అవసరమెంతైనా వున్నదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ప్రత్యామ్నాయ నాయకత్వం మ్యాపులు తీయగల స్థోమత వున్న ప్రతిపక్షం లేనప్పుడు ముఖ్యంగా ఇలాంటి సమష్టి నాయకత్వం అవసరమని ఆయన వివరించారు.

కామరాజ్ పథకాన్ని చిత్తశుద్ధితో అమలు జరపాలని ఆయన పేర్కొన్నారు

ఈ పథకానికి రేపు 23 వ తేదీన ఢిల్లీలో జరగబోయే కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో సమగ్రమైన రూపం యివ్వడం జరగుతుందని ఆయన వెల్లడించారు. అక్టోబరులో జైపూర్‌లో ఎ. ఐ. సి. సి. సమావేశ సమయానికి దీనికి మరింత స్పష్టమైన రూపం మేర్పడ గలదని ఆయన అన్నారు

శ్రీ సంజీవరెడ్డి ఈ నెల 22 వ తేదీన కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరయ్యేందుకు ఢిల్లీ వెళతారు. తిరిగి ఆయన 24 వ తేదీకి ఇక్కడకు వస్తారు

ఢిల్లీలో రివల్యూషనరీ సోషలిస్టు కార్యకర్తల ప్రదర్శన

న్యూఢిల్లీ, ఆగస్టు 19— నేటి ఉదయం పార్లమెంట్ భవనం వెలుపల దాదాపు రెండు వందలమంది రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ కార్యకర్తలు ప్రదర్శన జరిపారు.

ధరలలో పెరుగుదలవల్ల నిర్బంధ పొదుపు పథకంవల్ల విరసన ప్రకటించడం ఈ ప్రదర్శన లక్ష్యం.

ప్రారంభంలో ఈ ప్రదర్శకులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలుచేస్తూ పార్లమెంటు వీధి గుండా ఊరేగింపు జరిపారు.

ఈ ప్రదర్శకులు పార్లమెంట్ సభ్యులకు ఒక మెమొరాండం సమర్పించారు.

క్రీడాభిమానం :

రాష్ట్ర ఈత పోటీలు

సెప్టెంబర్ రెండవ వారంలో హైదరాబాద్‌లో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19—ఆంధ్రప్రదేశ్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ పోటీలు సెప్టెంబర్ రెండవ వారంలో ఇక్కడ ఆసోసియేషన్ ఆవరణలో జరుగుతాయి.

ఇందులో గెలుపొందిన అభ్యర్థులు అక్టోబర్ రెండవ వారంలో బొంబాయిలో నిర్వహింపబడే జాతీయ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటారు.

హైదరాబాద్‌లో గృహ నిర్మాణ సంస్థ కృషి

మహారాష్ట్ర భవన నిర్మాణ శాఖామంత్రి ప్రశంస

హైదరాబాద్, ఆగస్టు 19—హైదరాబాద్ గృహ నిర్మాణ సంస్థకు నిర్మించిన కాలనీలను మహారాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ తలయార్ ఖాన్ మొన్న సందర్శించారు.

అనంతరం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి శ్రీ అంపాటి వెంకటరామయ్య వున్నారు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ పథకాలవల్ల మంత్రి శ్రీ తలయార్ ఖాన్ ఎంతో ఆనందిస్తున్నారు ప్రదర్శించారు, మురికి వాడల నిర్మూలన పథకంవల్ల ఆయన ప్రత్యేక శ్రద్ధను ప్రదర్శించారు.

ఈ పద్ధతిని బొంబాయిలో అమలపరిచ గలమని ఆయన చెప్పారు,

ఆయన విన్న రాత్రి రైలులో బొంబాయి వెళ్ళారు

వ్యభిచార నివారణచేస్తూ పార్లమెంటు వీధి గుండా ఊరేగింపు జరిపారు.

ఈ ప్రదర్శకులు పార్లమెంట్ సభ్యులకు ఒక మెమొరాండం సమర్పించారు.

పరమానందము

గొల్లభామ మార్కు గడ్డ పాల డబ్బా మూత తీయండి — ఉత్తేజాన్ని కల్గించే పుష్టికర పదార్థము నిండాగల డబ్బాను తెరిచారన్నమాట. ఎందుకంటే ప్రతి గొల్లభామ డబ్బా శుద్ధమైన తీయని తాజా పాలు రుచికరంగా మీగడంత చిక్కగా గట్టిపరచబడి నిండి తొణికిన లాడుతూంటుంది. కుటుంబంలో అందరికి ఇష్టమై శుద్ధమైన పాల సత్తువను రుచికరంగా అనుభవించడానికి, ఉత్తేజాన్ని కల్గించి పరమానందాన్ని పొందించడానికి గొల్లభామ గడ్డ పాలు విశిష్టమైనవి!



IWT-NP 2659 (ఇ)



Printed and Published by K. S. N. Prasad at Andhra Printers Ltd., VIJAYAWADA-1. Editor Haria Venkateswarao.